


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

ఆదివారం 30, జూన్ 2024 16 పేజీలు



**ఆంధ్రాలో విలీన భద్రాద్రి పంచాయతీలు తెచ్చే బాధ్యత నాదే**

**ఇద్దరు సీఎంల ముందు సమస్యను ఉంచుతా**

**మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

# మళ్లీ చిగురిస్తున్న.. ఆశలు!



2వ పేజీలో...

**ఖమ్మం బ్యూరో, జూన్ 29, ప్రభాతవార్త:** విభజన చట్టం పేరుతో ఆంధ్రాలో కలిపిన తెలంగాణకు చెందిన 5 గ్రామ పంచాయతీలను తెలంగాణలోకి తీసుకొచ్చే బాధ్యతను తన భుజ స్తంభాలపై వేసుకుంటానని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం జరిగిన విలేకర్ల సమావేశంలో తెల్చి చెప్పారు. దక్షిణ భారత దేశంలోనే పవిత్ర పుణ్యక్షేత్రమైన భద్రాద్రి రామాలయంతో పెనువేసుకొని ఉన్న భద్రాచలంకు చెందిన ఎటపాక, కన్నాయిగూడెం, పిచ్చుకలపాడు, పురుషోత్తపట్నం,గుండాల తదితర గ్రామ పంచాయితీలను ఆంధ్రాలో కలిపారన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,

## ఖమ్మంలో నేడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన

మధిర నియోజకవర్గంలో అభివృద్ధిపనులకు శంకుస్థాపన

రాత్రికి మధిర క్యాంపు కార్యాలయంలో బస

9వ పేజీలో...






# 1.85 కోట్ల టర్నోవర్‌కు పెంచిన ఘనత రామకృష్ణా రెడ్డిదే

**ఒక్కడిగా వచ్చి పలువురు హృదయస్థానాలు పొందారు.**

**ఆత్మీయ వీడ్కోలు సభలో వైస్ ఎంపిపి దారా**




**దమ్మపేట రూరల్ ,జూన్ 29 ప్రభాతవార్త**

బ్యాంక్ మేనేజర్ గా ఒక్కడిగా వచ్చి పలువురు ఖాతాదారుల్లో హృదయాలను గెలుచుకున్న మనసున్న బ్యాంక్ మేనేజర్ రామకృష్ణారెడ్డి అని వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు ప్రశంసించారు. శనివారం సాయంత్రం స్థానిక పట్టణ కేంద్రంలో ఉన్న ఎపిజివిబి బ్యాంక్ మేనేజర్ బదిలీ వీడ్కోలు ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ వికాస్ బ్యాంక్ లో అతి తక్కువ సమయంలో ఎక్కువగా టర్నోవర్ పెంచిన అనితర సాధ్యుడు మేనేజర్ ఐతే, వారికి సహకరించిన బ్యాంక్ సిబ్బంధి కూడా ముఖ్యపాత్ర పోషించారని కొనియాడారు. బ్యాంక్ అనేది ప్రభుత్వ ఆస్తి ఐనప్పటికీ దానిని పెంచి పోషించాల్సి న బాద్యత మాత్రం సంబంధిత శాఖలో ఉద్యోగ బాధ్యతలు చేపట్టేవారిపైనే ఆధారపడి ఉంటుందన్నారు. ఈ క్రమంలోనే బ్యాంక్ మేనేజర్‌గా సుపరిచితులైన రామకృష్ణారెడ్డి రైతులతోనూ, గ్రామస్థులతోనూ, వ్యాపార వేత్తలతో సహా అందరితో మమేకమై దాదాపుగా 36 నెలల పాటు ఈప్రాంతానికి సేవలు అందించారని అన్నారు. సీనియర్ అసిస్టెంట్ మేనేజర్ వరుణ్ మాట్లాడుతూ ఓ మేనేజర్ బదిలీపై వెళ్ళడం సహజం ఐనప్పటికీ ఈ మేనేజర్ వెళుతుంటే ఓ అన్నయ్యను వదులుకుంటున్నామనే ఫీలింగ్ కలుగుతుందని, బ్యాంక్‌లో ఎప్పుడూ తాను మేనేజర్ అనే భావం లేకుండా అందరితో మమేకమై ఉద్యోగ ధర్మానికే ప్రాధాన్యత ఇచ్చేవారని అన్నారు. బ్యాంక్ కీర్తిని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలోఉంచడం వల్లనే ఉత్తమ బ్రాంచ్ మేనేజర్ అవార్డును తన స్వంత చేసుకున్నారని అన్నారు.ఇదే బ్యాంక్ కు ఫీల్డ్ ఆఫీసర్‌గా వచ్చిన కృష్ణ కు, మేనేజర్ రెడ్డి కు ఒకే సారి బదిలీ కావడం భాదాకరం అన్నారు. రీజినల్ కార్యాలయంలో బ్యాంక్ మేనేజర్ గా సేవలు అందిస్తూ మరిన్ని అవార్డులు తన స్వంతం చేసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం గొట్టిపూళ్ళ దుర్గా శ్రీనివాసరావు, రావెల్లి అజయ్ కుమార్ లు మాట్లాడుతూ బ్యాంక్ లలో ఎంతో ఒత్తిడి ఉంటుందని, దానిని ఖాతాదారులపై చూపకుండా ప్రతి ఒక్కరితో చిరునవ్వుతో పలకరిస్తూ ఖాతాదారులను పెంచారని, బ్యాంక్ పై నమ్మకం కలిగేలా తనతోపాటుగా సిబ్బంధిని కూడా మలిచారని అన్నారు. అనంతరం సన్మాన గ్రహీత రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈప్రాంతం వదిలి వెళ్ళాలంటే ఎంతో బాధాకరంగా ఉందన్నారు. తాను విచ్చనప్పుడు దాదాపుగా 50నుండి 60 కోట్లవరకు మాత్రమే టర్నోవర్ ఉండేదని ,దానిని ఖాతాదారుల సహకారంతో, సిబ్బంధి సహకారంతో 85 కోట్లకు పెంచగలిగామని అన్నారు. అంతేగాక మరికొంత సమయం ఇక్కడే ఉద్యోగం చేస్తుంటే గనుక దాదాపుగా 100 కోట్లకు పైగా లర్నోవర్ చేసి చూపాలనేది తన ఆకాంక్ష గా ఉందని తెలిపారు. దానితో పాటుగా లోన్స్ రికవరి చేయడంలో సహకరించిన ఐకెపి సిబ్బంధికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. స్థానిక వ్యాపార వేత్తలనుండి దాదాపుగా 117 కరెంట్ అకౌంట్స్ చేపించగలిగానని, మండల ంలోని రైతులందరితో అనుబంధాలు పెరిగాయని అన్నారు. ఫిక్స్‌డ్ డిపాజిటు్లకూడా 10 కోట్లు వరకు చేసామని తెలిపారు. తనతో పాటుగా తన సతీమణి కూడా ప్రక్కనే ఉన్న అశ్వారావుపేట బ్రాంచిలో సీనియర్ క్యాషియర్ గా ఉద్యోగం నిర్వహిస్తుందని, నిత్యం ఖాతాదారులు, బ్యాంక్ అభివృద్ధి వంటి విషయాలనే తరచుగా ఇరువురం చర్చించుకుం టామని ఆనందంగా తెలిపారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అశ్వారావుపేట బ్యాంక్ మేనేజర్ మణికంఠరెడ్డి,ఎపియం నాగేశ్వరరావు, చరమళ్ళ శ్రీనివాసరావు, సహోద్యుగులు నల్లం ప్రణయ్, చిట్టి సుధాకర్ రావు, గుత్తా రాజా, కుమార స్వామి నాయుడు, దారా రాంబాబు, నాగేశ్వ రరావు, కిషోర్, బ్యాంక్ మిత్రులు జగదీష్, సతీష్, ప్రదీప్, సిబ్బంధి పాల్గొన్నారు.




# మళ్లీ చిగురిస్తున్న ఆశలు...!!

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిల ముందు విభజన చట్టంలోని పలు అంశాలు చర్చకు వచ్చినప్పుడు ఈ విషయాన్ని వారి ఇరువురి ముందుంచి సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ముంపుతో ఈ ప్రాంతాలను ఆంద్రాలో కలపటం సరైన పద్దతి కాదన్నారు. త్వరలో తెలంగాణ, ఆంధ్రకు చెందిన ముఖ్యమంత్రులు సమావేశం అయ్యే అవకాశం ఉందని ఈ అంశంపై చర్చించనున్నట్లు వెల్లడించారు. భద్రాద్రి సీతారామచంద్రస్వామి దేవస్థానానికి చెందిన ఆలయ భూములన్నీ ఆంద్రాలో ఉండిపోయాయని దీంతో భూ సమస్య ఏర్పడిందన్నారు. డంపింగ్ యార్డ్ కూడా లేని పరిస్థితి నెలకొందన్నారు. ఐదు గ్రామ పంచాయితీలు తిరిగి భద్రాచలంలో కలిస్తే ఈ సమస్య పోతుందని తద్వారా పుణ్యక్షేత్రంఅభివృద్ధి జరిగి తీరుతుందన్నారు. భద్రాచలం –ఏటూర్‌నాగారం మధ్య జాతీయ రహదారి నిర్మాణం కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్లు వెల్లడించారు. ఈ జాతీయ రహదారి నిర్మాణం పూర్తయితే ఏజెన్సీ వాసులకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. రాకపోకల సమస్యలు తీరాతాయన్నారు. భద్రాచలం నుంచి వాజేడు మీదుగా మణుగూరు, వరంగల్ మీదుగా హైద్రాబాద్‌కు చేరుకోవటం ఇంకా సులభతరం అవుతుందన్నారు. భద్రాచలం పట్టణంలో కరకట్ట పొడిగింపు పనులు రూ.43కోట్లతో జరుగుతున్నాయని ఆ పనులు త్వరలోనే పూర్తయితే సుందరీకరణ చేపట్టి రాముడు నడియాడిన ప్రాంతం భద్రాచలంలో ఆధునికరిస్తామని తెలిపారు. భద్రాచలం పుణ్యక్షేత్ర ప్రగతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడించారు. భద్రాచలం అభివృద్ధికి సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలు త్వరలోనే నెరవేరుతాయని మంత్రి పేర్కొన్నారు.

# అబద్దాలు చెప్పడంలో మోడీది రికార్డు

**రాజకీయ తటస్థత మోసానికి నాంది**

**ప్రజలు, ప్రతిపక్షం లేకుండా పాలన**

**మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ**




**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

మోడీ అబద్దాలు చెప్పడంలో గొబెల్స్‌ను మించిపోయాడని భారతదేశ చరిత్రలో ఏ ప్రధాని చెప్పనన్ని అబద్దాలు చెప్పి ఆయన రికార్డును సొంతం చేసుకున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ తెలిపారు. అతి తక్కువ మెజార్టీతో గెలిచిన ప్రధాన మంత్రిగా కూడా ఆయన అపకీర్తిని మూటకట్టుకున్నారన్నారు. సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో భాగంగా శనివారం జరిగిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడుతూ మోడీ గ్యారెంటీ కాదని ఆయన మాటల్లో వాస్తవికత లేకపోవడం వల్లే బిజేపి 305 స్థానాల నుండి 240 స్థానాలకు పడిపోయి చావుతప్పి కన్నులొట్టబోయిన చందంగా అధికారంలోకి వచ్చిందన్నారు. ఇప్పుడు బీహార్ నితిష్‌కుమార్, ఆంధ్రప్రదేశ్ చంద్రబాబుపై ఆధారపడి పాలన సాగించాల్సి వచ్చిందన్నారు. రూ.16లక్షల కోట్లు ఎగవేతకు మోడీ విధానాలే కారణమని ఎగవేత దారుల్లో ఒక్కరు మినహా మిగిలిన వారంతా గుజరాతీయులేనని గతంలో రూ.2.50లక్షల కోట్లు ఎగవేతకు గురైతే మోడీ పదేళ్ల కాలంలో రూ.16లక్షల కోట్లకు ఎగవేత సొమ్ము చేరిందని నారాయణ తెలిపారు. సెక్యూలరిజాన్ని, మతాన్ని వదలకుండా విమర్శించిన మోడీకి ఆశించిన ఫలితం దక్కలేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక బలమైన ప్రతిపక్షం కలిగిన ప్రభుత్వం ఏర్పడిందని ఆయన తెలిపారు. కార్మిక చట్టాలను కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా మార్చారని ఇప్పుడు దానిని సవరించాల్సి న అవసరం ఉందని ఆయన కోరారు. బిజేపి సవరించిన కార్మిక చట్టాలను అమలు చేయాలని చూస్తే ప్రతిఘటన తప్పదని నారాయణ హెచ్చరించారు. రాజకీయ పార్టీలు తటస్థ వైఖరిని అవలంభిస్తున్నాయని ఇది సరైంది కాదని తటస్థ వైఖరి ఎవరినో ఒకరిని మోసం చేయడానికేనని నారాయణ తెలిపారు. స్పష్టమైన వైఖరిని అవలంభించిన రాజకీయ పార్టీలకు ప్రజలు పట్టం కట్టారని దోబుచులాడిన వారిని ఓడించారన్నారు. బిజేపి మద్దతు అంటూనే స్వతంత్రతను ప్రకటించిన వైసిపిని ఓడించారని గెలిచిన చంద్రబాబుది బిజేపి విషయంలో సరైన వైఖరి కాదన్నారు. కేరళలో కాంగ్రెస్, లెఫ్ట్ మద్యనే ప్రధాన పోటి నెలకొందని బిజేపి వ్యతిరేకంగా నిలబడే కమ్యూనిస్టులను ఓడించాలని కాంగ్రెస్ చూడటం సరైంది కాదన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ ఎంఎల్ఏలను కాంగ్రెస్‌లో చేర్చుకోవడంపై నారాయణ స్పందిస్తూ ప్రజాప్రతినిధులను చేర్చుకున్నంత మాత్రాన విపక్షం లేకుండా పోదని ప్రజలే విపక్షమవుతారన్న వాస్తవాన్ని చరిత్ర చెబుతుందన్నారు. కేసీఆర్, చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి లాంటివారు విపక్ష సభ్యులను చేర్చుకుంటే ప్రతిపక్షం ఉండదని భావించారని కాని ప్రజలే విపక్షమై పనిచేసి విపక్షాలను గెలిపించారని ఆయన తెలిపారు. కేసీఆర్ పాలనలో ప్రతిపక్ష సభ్యులే లేకపోయినా ప్రజలు గెలిపించలేదా అని నారాయణ ప్రశ్నించారు. ఏ పార్టీ నుంచి గెలిచారో వారు పార్టీ మారే ముందు పదవికి రాజీనామా చేయాలని చేసిన తర్వాతే రాజకీయ మార్పు జరగాలని నారాయణ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పనులే కాంగ్రెస్ చేస్తుందని ఇది బిజేపికి పరోక్షంగా ఊతమిచ్చినట్లేనని నారాయణ తెలిపారు. బిజేపి నాలుగు నుంచి ఏనిమిది సీట్లు గెలవడంపై కాంగ్రెస్ ఆలోచన చేయాలని బిజేపి బలపడడానికి ఎట్టి పరిస్థితుల్లో అవకాశం ఇవ్వరాదని నారాయణ తెలిపారు. రాష్ట్ర సమితి సమావేశాల్లో పార్టీ కార్యక్రమాలను చర్చించుకుని భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకుంటామన్నారు.

మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి అజీజ్‌పాషా, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్‌కె సాబిర్‌పాషా, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేంద్రరెడ్డి, ఎస్‌కె జానిమియా పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో సత్తాచాటిన శ్రీ చైతన్య విద్యార్థులు



### నాసా ప్రపంచ విజేతలను అభినందించిన యాజమాన్యం

ఖమ్మం విద్యావిభాగం, , (ప్రభాతవార్త):
నాసా ఆధ్వర్యంలో నిర్వహించిన నాసా స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో స్థానిక మమత ఆసుపత్రి రోడ్‌నందు గల శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచారు. వారిని అభినందిస్తూ శనివారం ప్రశంసా పత్రాలను మెమోంటోలు అందించారు. పాఠశాల ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానుద్దేశించి శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు ఆస్ట్రనోవా ప్రాజెక్టు నుంచి ద్వితీయ స్థాయి బహుమతి పొందిన వారు 7వ తరగతికి చెందిన జి.బెన్ని, బి.హేమకేష్, వి.నిశాంత్, బాలుశ్రీశౌరి, కె.అఖిల్ 8వ తరగతికి చెందిన యస్.దివ్యచరణ్, ఐ.రేవంత్‌కౌశిక్, వై.నాగచైతన్య, యం.గిరిధర్, నికోలస్ ప్రాజెక్టు నుంచి తృతీయ స్థాయి బహుమతి పొందిన వారు 6వ తరగతికి చెందిన సంకీర్త్, సిద్ధ వర్షిత్, షన్ముఖ ఉదయ్, ఆరుష్, 7వ తరగతికి చెందిన తేజేష్, కొదండరామ్, హేమంత్ 9వ తరగతికి చెందిన మనిదీపక్, పోన్‌విత్‌సాయి, రోషన్ సిరిల్ విద్యాసంవత్సరంలో కేవలం తరగతి గదిలో విద్యాబోధనకే పరిమితం కాకుండా సాంకేతిక విప్లవానికి నాందిగా ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న విద్యార్థులను, ఇందుకు సహకరించిన ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. అనంతరం ద్వితీయ, తృతీయస్థానం సాధించిన విద్యార్థులకు విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డిజియం చేతన్ మాధుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్స్, టిఎల్ఎన్‌శర్మ, నాగప్రవీణ, వైస్ ప్రిన్సిపాల్స్ రామకృష్ణారెడ్డి, సురేష్, డీన్స్, కె.వి.ఆర్, రాజశేఖర్‌రెడ్డి, కె.యల్.నరసింహ, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి, జగదీష్, రమేష్, శ్రీనివాస్, శ్రావణ్ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అత్యవసర సర్వభ్య సమావేశం





కొత్తగూడెం టౌన్, (ప్రభాతవార్త):
కొత్తగూడెం మున్సిపాలిటీ అత్యవసర సర్వసభ్య సమావేశాన్ని శనివారం చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అధ్యక్షతన జరిగింది. శానిటేషన్ విభాగంలో శానిటేషన్ పనులు చేపట్టేందుకు అవసరమయ్యే బ్లీచింగ్, సున్నం, రెయిన్ కోట్లు, పారిశుధ్య సిబ్బందికి ఇవ్వాలని వస్తువులు, వాహనాల మరమ్మతు పనులు చేపట్టేందుకు మొత్తం ఆరు పనులకు అయ్యే ఖర్చు కోసం రూ.23 లక్షలను పురపాలక సంఘం సాధారణ నిధుల నుంచి ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా పురపాలక దినసరి మార్కెట్ వేలంపాట 2024-25 సంవత్సరానికి గాను 9 నెలల కాలమునకు గాను రూ.16.35 లక్షలు, కబేళా వేలం పాటను 9 నెలల కాలమునకు గాను రూ.60 వేలకు, వారాంతపు సంతను రూ.8.61 లక్షలకు కొత్తగూడెం కూలీలైన్‌కు చెందిన మోహన్‌రావు అనే గుత్తేదారు దక్కించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, కౌన్సిలర్లు, కమిషనర్ శేషాంజన్‌స్వామి, డీఈ రవికుమార్, మేనేజర్ ఎల్‌వీ సత్యనారాయణ, టీపీవో నవీన్‌కుమార్, టీపీఎస్ ప్రభాకర్, ఏఈ దుర్గరాము పాల్గొన్నారు.

### భారతీయ సాక్ష్య అధినియ చట్టంపై అవగాహన సదస్సు





కొత్తగూడెం లీగల్, జూన్ 29 - (ప్రభాతవార్త):
జూలై 1 నుంచి అమలు కానున్న కొత్త న్యాయ చట్టాల్లో ఒకటైన భారతీయ సాక్ష్య అధినీయ చట్టం 2023పై జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అవగాహన కల్పించారు. కొత్తగూడెం న్యాయవాదులకు దీనిపై వివరించారు. బార్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నూతన చట్టాల్లో ఒకటైన బాధితుల సాక్ష్య అధినియ చట్టం 2023పై పాత చట్టంలోని, కొత్త చట్టంలోని సెక్షన్ల వారీగా న్యాయవాదులకు విశదీకరించారు. దీనివల్ల న్యాయవాదులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, ఇంకా ఇటువంటి సదస్సులు రాబోయే రోజుల్లో అనేకం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మారపాక రమేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదు



### - విధులపట్ల నిర్లక్ష్యం వహించినా పోలీసు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవు
### - నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, (ప్రభాతవార్త):
నేర విచారణలో జాప్యం వహిస్తే సమించేది లేదని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు హెచ్చరించారు. ఎస్పీ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జూలై ఒకటో తేదీ నుంచి అమలుకానున్న మూడు కొత్త క్రిమినల్ చట్టాల పట్ల పోలీసు శాఖలో పనిచేసే ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కేసుల నమోదు, విచారణ విషయంలో ఏవైనా సందేహాలు తలెత్తితే ఉన్నతాధికారుల సలహాలు, సూచనలతో వాటిని నివృత్తి చేసుకోవాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, ప్రతీ కేసులో సమగ్ర దర్యాప్తు చేపట్టి క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా బాధ్యతగా ప్రతీ ఒక్కరూ పనిచేయాలని అన్నారు. చోరీ కేసుల్లో చోరీ సొత్తును రికవరీ చేసి బాధితులకు న్యాయం చేయాలని సూచించారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రెహమాన్, డీఎస్పీ సతీష్‌కుమార్, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్యస్వామి, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో దశలవారి ఆందోళన కార్యక్రమాలు



కొత్తగూడెం, జూన్ 29 - (ప్రభాతవార్త):
తెలంగాణ బొగ్గుబ్లాక్‌లన్నింటిని ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి నామినేటెడ్ పద్ధతిలో కేటాయించాలని టీబీజీకేఎస్ చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ అన్నారు. టీబీజీకేఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణలోని బొగ్గుబ్లాక్‌లను వేలంలో పెట్టకుండా సింగరేణి నామినేషన్ పద్ధతిలో కేటాయించాలని డిమాండ్ చేశారు. గతంలో సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లను ప్రైవేట్ వారికి కేటాయించినప్పటికీ తెలంగాణ ప్రభుత్వంలో కేసీఆర్ నాయకత్వంలో ఎవరు ప్రారంభించినా ఊరుకోమని హెచ్చరించిన క్రమంలో ఎవరు సాహించలేదని అన్నారు. ఇప్పుడు శ్రావణపల్లి బ్లాక్‌ను హైదరాబాద్ కేంద్రంగా జరిగిన వేలం కార్యక్రమంలో స్వయంగా కేంద్ర బొగ్గుగనుల శాఖా మంత్రి తెలంగాణ వ్యక్తిగా కిషన్‌రెడ్డి దగ్గరుండి ప్రైవేట్ వారికి అప్పజెప్పే కార్యక్రమం చేయడం శోచనీయమని అన్నారు. జూలై1 న గనులపైన నల్లబానయడ్జీలు ధరించి అధికారులకు వినతి పత్రాలు అందజేయడం, జూలై 3న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం, జూలై 6వ తేదీన జీఎం ఆఫీసుల ముందు ధర్నా చేసి వినతి పత్రం అందజేయడం, ఈ నెల 9వ తేదీన గోదావరిఖని కేంద్రంగా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో కూసన వీరభద్రం, గడప రాజయ్య, విజయ్, మురళి, సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీనివాస్, సూరజ్, గణేష్, తిరుపతి, నరేందర్‌కుమార్‌లు పాల్గొన్నారు.

### జీకేవోసీ ఉద్యోగులకు సన్మానం



రుద్రంపూర్, జూన్ 29 - (ప్రభాతవార్త):
ఏరియాలోని జీకేవోసీలో పదవీ విరమణ పొందిన ముగ్గురు ఉద్యోగులు హరినాథ్, లింగమూర్తి, జంజర్ల కృష్ణమూర్తిలను ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఓసీ మేనేజర్ మధుకర్, పర్సనల్ ఆఫీసర్ శ్రావణ్‌కుమార్‌లు శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండీ రజాక్, శ్రీధర్, రాందాస్, వంగల శ్రీనివాస్, గోపి కుమార్, గోపు కుమారస్వామి, విప్లవరెడ్డి, పోశం శ్రీనివాస్, భరత్, వసంత్, రాజశేఖర్, ఎం.రాజేశ్వరరావు, కొళ్ల రమేష్, కనకం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన లంబాడిల హక్కుల కోసం కదం తొక్కుదాం

కామేపల్లి, జూన్ 29 (ప్రభాతవార్త):
పండితాపురం గ్రామంలో శనివారం జరిగిన లంబాడి హక్కుల పోరాట సమితి ముఖ్య నాయకుల సమావేశంలో మండల అధ్యక్షులు భుక్య నాగేంద్రబాబు నాయక్ ప్రసంగించారు. గోర్ బంజారా జాతీయ సమ్మేళనం గిరిజన తెగల హక్కుల కోసం 27 సంవత్సరాలుగా పనిచేస్తున్న నంగారా భేరి 500 జనాభా గల తండాల ప్రత్యేక గ్రామపంచాయతీలను, 10శాతం రిజర్వేషన్లను ఇచ్చేలా గత పాలకులపై ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత, చరిత్ర ఎల్‌హెచ్‌పిఎస్ కు ఉందని అదే స్పూర్తితో భారతదేశ వ్యాప్తంగా 18 కోట్ల మంది బంజారాలు మాట్లాడే గోర్ బోలీని (లంబాడీల భాషను) 8వ షెడ్యూల్లో చేర్చడానికి తండాలలో మౌలిక సదుపాయాలు పెంచడం కోసం గిరిజనులకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనకై జీవో నెంబర్.3 పునరుద్ధరణ ఏజెన్సీలో 100శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజనులకే కేటాయించాలని కోరారు.ఏజెన్సీ చట్టాల అమలుకై రానున్న కాలంలో ఢిల్లీ కేంద్రంగా ఉద్యమాలకు సిద్ధమవుతామ అన్నారు.ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల అగ్రనేతలు హాజరుకానున్నారని పేర్కొన్నారు.




## సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :




భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం రాజుపేట కాలనీ వాసులు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావును మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. కాలనీలో నెలకొని ఉన్న త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం తదితర సమస్యలను పరిష్కరించాలని ఆ వినతిపత్రంలో కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే మీ కాలనీలో పర్యటనకు వచ్చి మీ సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావును శాలువాతో సత్కరించారు.

## బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి

**-బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



జూలై 3వ తేదీన దుమ్ముగూడెం మండలంలోని గంగోలు గ్రామం వద్ద నందు గల వివిఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగే బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి విస్తృతస్థాయి సమావేశం జరగనుందని, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ముఖ్యనాయకులు, ఉద్యమ నాయకులు హాజరై జయప్రదం చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ శనివారం ఒక ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధు, తదితర బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పాల్గొననున్నారని తెలియజేశారు.

## పదవి విరమణ పొందిన యశోదకు సన్మానం

భద్రాచలం, ప్రభాతవార్త :



ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది తప్పనిసరి అని కానీ తాను చేస్తున్న ఉద్యోగానికే కానీ జీవితానికి కాదని ఉద్యోగి ఉద్యోగంలో చేరినప్పుడే రిటర్మెంట్ అనేది తప్పదని ఉద్యోగం చేసిన అన్ని రోజులు అధికారుల మన్ననలు పొందినప్పుడే తాను చేసిన ఉద్యోగానికి సార్థకత లభిస్తుందని పీఎంఆర్‌సీవో రమణయ్య అన్నారు. శనివారం ఐటిడిఏ ప్రాంగణంలోని పీఎంఆర్‌సీ సమావేశ మందిరంలో జూన్ 30న ఉద్యోగ పదవి విరమణ పొందుతున్న కార్యాలయం సహాయకురాలు కంకటి యశోద సన్మాన ఉత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా యశోద మాట్లాడుతూ .. నాకు సహకరించిన అధికారులకు, నా తోటి సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుతున్నాని అన్నారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందుతున్న యశోదకు డీడీ ట్రైబల్ వెల్ఫేర్, పీఎంఆర్సీ, ఐటిడిఏ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ పర్యవేక్షకురాలు ప్రమీలబాయ్, గురుకులం ఏఓ కృష్ణార్జున, డీడీ ట్రైబల్ వెల్ఫేర్, ఐటిడిఏ, పీఎంఆర్‌సీ, టీసీఆర్‌టీఎన్‌టీ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చేతన మీసేవా నిర్వహకుడు రంజిత్ కుమార్ ఔదార్యం

**-అభినందించిన ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం పట్టణం సుభాష్‌నగర్ కాలనీలోని నిరుపేద కుటుంబానికి చెందిన బానోత్ సుభద్రకు చేతన మీసేవా నిర్వహకుడు భూక్యా రంజిత్‌నాయక్ చేయూతనిచ్చారు. సుభద్రకు భర్త మరణించగా చిన్నారులు అయిన ఇద్దరు కుమారులు, దివ్యాంగురాలైన కుమార్తె ఉన్నారు. కుమారుడు రాకేష్ చదువును మానివేసారు. సుభద్రకు గుండెజబ్బుతో పాటు వెన్నుపూస దెబ్బతినడంతో ఇంటికే పరిమితమైంది. తినటానికి కనీసం తిండి లేక ఇల్లు గడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో బీఆర్ఎస్ నాయకురాలు సీతామహాలక్ష్మి చేతన మీ సేవా నిర్వహకుడు రంజిత్‌నాయక్‌కు విషయం తెలపగా మానవతా దృక్పథంతో చలించిన రంజిత్‌నాయక్ వెంటనే స్పందించి బియ్యం, నిత్యావసర సామాగ్రి, సరిపడా కూరగాయలు, ముగ్గురు పిల్లలకు 9 జతల బట్టలను తీసుకుని స్థానిక ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్ చేతులమీదుగా అందజేశారు. అదేవిధంగా రాకేష్ చదువు మానేశాడని తెలియడంతో వెంటనే ఆ విద్యార్థికి కావాల్సిన నోట్‌బుక్స్, యూనిఫాంలను ఇచ్చి ప్రభుత్వ హై స్కూల్‌కు స్వయంగా వెళ్ళి తిరిగి పాఠశాలలో చేర్పించాడు. ఈ సందర్భంగా ఎస్సై మధుప్రసాద్ మాట్లాడుతూ .. నిరుపేద మహిళ ఆర్థిక ఇబ్బందులతో ఉండడం తనను కలచివేసిందని అన్నారు. ఇటువంటి కుటుంబానికి అండగా నిలిచిన రంజిత్‌నాయక్‌ను అభినందించారు. ఈ కుటుంబానికి తగిన సహాయం చేసేందుకు మరింత మంది దాతలు ముందుకు రావాలని కోరారు. దీంతో అక్కడే ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ మాన్‌సింగ్ ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహకుడు కొప్పుల మురళి, ఎస్కే షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

## విశ్వహిందూ పరిషత్ విస్తరణకు కార్యాచరణ

సారపాక, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల ప్రకండ ప్రముఖ్ తిరుపతిరావు అధ్యక్షతన శనివారం తాళ్లగొమ్మూరు శ్రీసత్యనారాయణస్వామి వారి సన్నిధిలో విశ్వహిందూ పరిషత్ సభ్యుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ .. ఆగష్టు 26 సోమవారంకు విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాలు పూర్తి అవుతుందని, దీంతో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడానికి కార్యచరణ రూపొందించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రతి గ్రామంలో కమిటీలు ఉండాలి, హిందువులు హిందువుగా జీవించాలంటే మత మార్పిడిలు ఆగాలని, అప్పుడే సనాతన ధర్మం నిలబడుతుందని పేర్కొన్నారు. అనంతరం తాళ్ళగొమ్మూరు గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో బూర్గంపహాడ్ ప్రకండ కార్యదర్శి మహంకాళి రమేష్‌బాబు, సహ కార్యదర్శి నరేష్, వోరుగంటి సురేష్‌కుమార్, విశ్వహిందూ పరిషత్ ప్రాంత మందిర అర్చక పురోహిత్ సహ ప్రముఖ్, గడిదేశి వెంకటేశ్వర్లు, విశ్వహిందూ పరిషత్ ఖమ్మం విభాగ సంఘటన కార్యదర్శి అవులూరి శ్రీనివాస్‌రెడ్డి, విశ్వహిందూ ఖమ్మం విభాగ్ విశేష సంపర్క్ ప్రముఖ్, ,గంగాధర సీత, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి నెల్లెం రాధాకృష్ణ, విశ్వహిందూ జిల్లా సత్సంగ ప్రముఖ్, తాళ్లూరి శ్రీనివాస్, జిల్లా మందిర అర్చక పురోహిత్ సహ ప్రముఖ్ పాల్గొన్నారు.




## రైతు పక్షపాతి రేవంత్‌రెడ్డి

**-సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ దునుకు రాము**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన 6 నెలలు పూర్తికాకముందే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.31వేల కోట్లతో రైతులందరికి ఒకే దఫాలో రూ.2లక్షల రుణమాఫీ చేయడం దేశంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయానికి శ్రీకారం చుట్టిందని పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ దునుకు రాము సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒకే దఫాలో రుణమాఫీచ ఏస్తామని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ప్రకటించడం హర్షణీయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే ఆరునూరైనా తప్పనిసరిగా అమలు చేసేందుకు నాంది పలుకుతుందని అందుకు సహకరించిన రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులకు, జిల్లా పార్టీ అధ్యక్షుడు రుణమాఫీ పట్ల చొరవ చూపడం శుభపరిణామమన్నారు.

## వృద్ధుడికి మదర్‌థెరిస్సా ట్రస్ట్ చేయూత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం చిన్నబండిరేవు గ్రామానికి చెందిన గణప సత్యం అనే అనాథ వృద్ధుడుకు పూట గడవడమే కష్టంగా ఉన్న తరుణంలో భద్రాచలంకు చెందిన మదర్‌థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ చేయూత అందించింది. శనివారం ట్రస్ట్ వ్యవస్థాపకుడు కొప్పుల మురళి ఆధ్వర్యంలో సత్యంకు 50 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువులు కూరగాయలను అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కొలపూడి వినోద్‌బాబు, కొలపూడి అమృత వరుణ్‌బాబు, రమేష్, చైతన్య, సాయికుమార్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో రైతు రుణమాఫీ ఓ చారిత్రాత్మక నిర్ణయం

**-కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు వినోద్**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



కాంగ్రెస్ పాలనలో రైతు రుణమాఫీ ఓ చారిత్రాత్మక నిర్ణయం అని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు, పాత మార్కెట్ వర్తక సంఘం సభ్యుడు కలిగినిడి వినోద్ శనివారం ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన 6 నెలలు పూర్తికాకముందే రాష్ట్ర వ్యాప్తంగా సుమారు రూ.31వేల కోట్లతో రైతులందరికి ఒకే దఫాలో రూ.2లక్షల రుణమాఫీ చేయడం దేశంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయానికి శ్రీకారం చుట్టిందని పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ దునుకు రాము సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఒకే దఫాలో రుణమాఫీచ ఏస్తామని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో ప్రకటించడం హర్షణీయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే ఆరునూరైనా తప్పనిసరిగా అమలు చేసేందుకు నాంది పలుకుతుందని అందుకు సహకరించిన రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులకు, జిల్లా పార్టీ అధ్యక్షుడు రుణమాఫీ పట్ల చొరవ చూపడం శుభపరిణామమన్నారు.

## పదవీ విరమణ ఉద్యోగికి ఘన సన్మానం



*సత్తుపల్లి, జూన్ 29, ప్రభాతవార్త:*
సింగరేణి సంస్థలో అసిస్టెంట్ ఫోర్‌మెన్‌గా 37 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ పథవీ విరమణ పొందిన తుమ్మల చంద్రశేఖర్‌రావుకు ఘనంగా సన్మానించడం జరిగింది. సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో తుమ్మల చంద్రశేఖర్ పథవీ విరమణ సందర్భంగా శనివారం అభినందన మరియు వీడ్కోలు సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఐఎటియుసీ బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ముఖ్య అతిధిగా హాజరై తుమ్మల చంద్రశేఖర్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రశేఖర్ గత 37 సంవత్సరాల క్రితం సంస్థలో నియామకమై అంచలంచెలుగా ఎదిగి అసిస్టెంట్ ఫోర్‌మెన్‌గా విధులు నిర్వహించారన్నారు. సింగరేణి సంస్థలోత్రి ఉద్యోగికి పథవీ విమరణ తప్పని సరి అని, యాజమాన్యం అప్పగించిన పనులు నిజాయితీ, నిబద్ధతతో పనులను పూర్తి చేసి అధికారులు మరియు సూపర్‌వైజర్లు, తోటి తోటి ఉద్యోగుల మన్నలు పొందారని అన్నారు. పథవీ విరమణ పొదిన చంద్రశేఖర్ వారి విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో కుటుంబ సభ్యులతో సాఫీగా సాగిపోవాలని ఈ సందర్భంగా ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎటియుసీ నాయకులు చెన్నకేశ్వరరావు, కాసర్ల సమ్మయ్య, ఐవి. రెడ్డి, లింగమూర్తి, ఏవి. రావు, సురేష్, లింగమూర్తి, కవలల శ్రీనివాస్, కిషన్‌రావు, కొమరయ్య, రత్నాకర్, యాకూబ్ షరీఫ్, కేతినేని శ్రీనివాస్, బాలకృష్ణ, సత్యనారాయణ, కుమార్, రాజు, రవిశంకర్, రషీద్, మున్వర్ ఖాన్, ఇతర ముఖ్య నాయకులు ఉద్యోగులు చంద్రశేఖర్ దంపతులను సన్మానించి వోడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

*మహబూబాబాద్, జూన్29, ప్రభాతవార్త*
జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు శనివారం భజనతండాలో గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. 20లీటర్ల గుడుంబా, 60కిలోల నల్లబెల్లం, 1120లీటర్ల బెల్లం పానకాన్ని ద్వంసం చేసినట్లు డిసిఆర్‌బి సిఐ సత్యనారాయణ తెలిపారు. గుడుంబా కాచినా, విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మన్నారు. గుడుంబా కాసేవారి వివరాలను తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో ఎస్సై మురళి, రూరల్ ఎస్సై దీపిక, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పండ్లతోటల సాగుతో ఎంతో మేలు

### -తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడులు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్29, ప్రభాతవార్త*



జిల్లాలో పండ్లతోటల సాగు ఎంతో లాభదాయమని జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పండ్లతొటలకు అనువైన వాతావరణ పరిస్థితులు ఉన్నాయని, మార్కెట్ డిమాండ్‌ను బట్టి సీతాఫలం, నేరేడు, పనస, జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, పాసిన్‌ఫ్రూట్, మామిడిలో నూతన రకాలైన పండువారి మామిడి, దశేరి, కేసరి, హిమాయత్ తదితర వాటికి డిమాండ్ ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోని రైతులు ఈ సాగుపై ప్రత్యేక శ్రద్ధచూపి అధిక లాభాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ శాఖ తరుపున మల్చింగ్, బిందు సేద్యం వంటి వాటి రాయితీలపై ప్రొత్సహకాలు కలవని అన్నారు.

## గ్రామాల్లో బిజి బిజిగా రైతులు

### -చిరుజల్లులతో సెద్యం మొదలుపెట్టిన రైతులు

*మహబూబాబాద్ రూరల్, జూన్29, ప్రభాతవార్త*
జిల్లాలోని రైతులు వ్యవసాయ పనుల్లో బిజిబిజిగా ఉన్నారు. గత రెండు, మూడు రోజుల నుండి చిరుజల్లులు పడడంతో రైతన్నలు సేద్యం మొదలు పెట్టారు. కొందరు రైతులు ఇప్పటికే పత్తి విత్తనాలు నాటడం, వరి నార్లు పోసి నీటి వసతికై ఎదురు చూస్తున్నారు. భారీ వర్షాలు ఎప్పుడు పడుతాయో గ్రామాల్లోని చెరువులు ఎప్పుడు నిండుతాయోనని రైతులు వరుణ దేవున్ని వేడుకుంటున్నారు. ఆయకట్టు రైతులు మినహా మిగిలిన రైతులు సరైన వర్షాలు పడకపోవడంతో కొంతమేర నిరాశతో ఉన్నారు.

## ఎస్సీ, బీసీ కాలనీల సమస్యలపై సింగరేణి జీఎంకు వినతి



*సత్తుపల్లి, జూన్ 29, ప్రభాతవార్త:*
మండల పరిధిలోని కిష్టారం గ్రామం ఎస్సీ మరియు బీసీ కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ షాలెం రాజుకు వినతిపత్రం అందజేయడం జరిగింది. శనివారం బీసీ కాలనీ, ఎస్సీ కాలనీల కమిటీ సభ్యులు తాళ్ల రమేష్, మేకల శ్రీను, కాకటి శ్రీను, సీతారాములు, ఇనపనూరి కృష్ణ, పత్తిపాటి అశోక్, రాయల ముత్తయ్య, రాయల వెంకటేశ్వరరావు, కంచపోగు వెంకన్నలు కొత్తగూడెంలోని జిఎం కార్యాలయం నందు జీఎం షాలెం రాజును కలిసి ఎస్సీ మరియు బీసీ కాలనీలలో నెలకొని ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా జీఎం స్పందిస్తూ ఇంటి సంబంధించిన పట్టాలపై హామీ ఇస్తూ ఇతర సమస్యల పటల ఓసీ ప్రాజెక్టు అధికారి వేదాద్రి నర్సింహారావు మరియు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయిలతో మాట్లాడి కిష్టారంలోని ఎస్సీ, బీసీ కాలనీలవాసులకు న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## కామేపల్లిలో లోక్ అదాలత్ మొబైల్ కోర్టు

### పండితాపురంలో 2021 నాటి ఘర్షణ కేసు ఇరువర్గాలు రాజీ



*కామేపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:*
జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు కామేపల్లిలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కె.దీపా ఆధ్వర్యంలో శనివారం లోక్ అదాలత్ మొబైల్ కోర్టును నిర్వహించారు. పండితాపురం గ్రామానికి చెందిన బాదావత్ సర్వన్, బాదావత్ లక్ష్మా ఇరువురు 2021లో ఘర్షణకు పాల్పడటంతో స్థానిక పోలీసు స్టేషన్‌లోవారిపై కేసులు నమోదు అయ్యాయి. అట్టి కేసును సివిల్ జడ్జి సమక్షంలో వారు రాజీ పడ్డారు. అనంతరం సివిల్ జడ్జి దీపా మాట్లాడుతూ గ్రామంలో అందరూ కలిసి ఉండాలని, ఎవరు గొడవలకు పాల్పడకూడదని అన్నారు. గొడవలకు పాల్పడితే మీరే నష్టపోతారని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది వి.నర్సయ్య, కోర్టు సూపరిండెంట్‌మొగిలి వెంకటేశ్వర్లు, లీగల్ ఎయిడ్ రిప్రెసెంట్ లలిత, సింగరేణి రూరల్ సీఐ బి.తిరుపతి రెడ్డి, స్థానిక ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్, కోర్టు కానిస్టేబుల్ బి.రమేష్, పోలీసులు జె.రవి, ఆదినారాయణ, రఫిద్దీన్, నవీన్ పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పత్తి పంటను పరిశీలించిన జెడిఎ విజయనిర్మల

*కామేపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:*
జిల్లా వ్యవసాయ అధికారిణి ఎం.విజయ నిర్మల కామేపల్లిలో పత్తి, కరివేద సాగు చేసిన వరి పంట పొలాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో ఏఈఓ లు నమోదు చేస్తున్న పంటల వివరాలను పరిశీలించారు. రైతులు పంట నమోదును ఖచ్చితంగా చేసుకోవాలని, ప్రతి కాండం కు బొట్టు పెట్టే పద్ధతిలో మోనోక్రోటోపోస్ పురుగు మందును వాడడం వలన రసం పీల్చే పురుగులను నివారించవచ్చని సూచనలు చేశారు. కరివేద సాగుకు వెళ్లున్న రైతులు వరి వెదజల్లిన రెండు రోజులకు 20 25 రోజుల వ్యవధిలో రెండు సార్లు కలుపు మందు పిచికారి చేస్కోవడం వలన మంచి లాభాలు పొందవచ్చని అన్నారు. దమ్ము చేయకుండా నేరుగా విత్తే వరి సాగు విధానంలో తొలికరి వర్షాలతో మొలకెత్తిన గత సీజన్ వరి విత్తనాలను భూమిలో దుక్కి చేసుకోవాలి. సరైన దుక్కులు చేసుకొని ఎకరాకు 10 నుంచి 12 కిలోల వితనం చల్లుకోవాలి. విత్తిన 45 గంటల లోపు పెండి మిథాలిన్ 1.2 లీటర్ల కలుపు మందును 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. సాధారణంగా వానకాలం వర్షాలు వరి పంటకు సరిపోతాయి కానీ వారం రోజులు కన్నా ఎక్కువ పెట్ట ఉంటే నీటి తడుగులు ఇవ్వాల్సి ఉంటుంది. కలుపు 2 నుంచి 4 ఆకు దశలో ఉన్నప్పుడు ట్రయాఫోమెన్ ఇథాక్సి సల్ఫోరాన్ 90 గ్రాములు లేదా పెనాక్సులం సైహలో ఫాస్ బ్యూటైల్ 800 మిల్లీలీటర్లు ఎకరాకు పిచికారి చేసుకోవాలి. పిలక దశ నుంచి పొట్ట దశ వరకు ఒక ఇంచు పూర్తి గింజ గట్టి పడే వరకు రెండు ఇంచుల నీరు నిలువగెట్టాలి. ఈ విధానం వల్ల ప్రయోజనాలు. వానాకాలం వర్షాలను సద్వివేగం చేసుకుని సకాలంలో వరి ని విత్తుకోవడం ద్వారా యాసంగిలో ఆరుతడుల పంటలు సాగు చేసుకోవడానికి అనుకూలంగా ఉంటుంది. నారుమడి పెంచే ఖర్చు లేదు, నాటు వేయవలసిన అవసరం లేదు, విత్తనం అవుతాడు సగానికి సగం తగ్గించవచ్చు తద్వారా ఎకరాలకు ఏడు వేల రూపాయల వరకు ఆదా అవుతుంది. నేరుగా విత్తు కున్నప్పుడు వరి వారం నుంచి పది రోజులు ముందుగా కోతకు వస్తుంది నీటిని 25 నుంచి 30 చేసుకోవచ్చు ఈ పద్ధతి కాలువలు చెరువులు కింద సాగుకు అత్యంత అనుకూలంగా ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి, వ్యవసాయ విస్తరణ అధికారులు బానోత్ శ్రీకన్య, బానోతు మహేష్, బానోత్ జగదీశ్వర్, కిన్నెర ప్రతిభ, గుగులోతు ఉష, షేక్ మున్ని, రైతులు అజ్మీర రాందాసు ,కొర్రా రాములు, అజ్మీర అర్జున్, అజ్మీర కృష్ణ, అజ్మీర కిషన్ పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## కలకోట బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ కు సన్మానం



*బోనకల్, జూన్ 29, ప్రభాతవార్త*
మండలంలోని కలకోట నాగార్జున గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో ఫీల్డు ఆఫీసర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లుతున్న చిరంజీవికి శనివారం సన్మానం నిర్వహించారు. ఆయన ఆళ్లపాడు, కలకోట, మోటమర్రి గ్రామాల రైతులకు నష్టం లేకుండా రుణాలు సకాలంలో అందించారు. ప్రతి సంవత్సరం రుణాలు రెన్యువల్ చేసుకునేందుకు రైతులకు నష్టం లేకుండా ఒక పద్ధతి ప్రకారం తన కర్తవ్యాన్ని నిర్వర్తించి రైతులకు లాభదాయకమైనటువంటి సూచనలు, సలహాలు అందించారని ఆళ్లపాడు మాజీ సర్పంచ్ పారాలక్ష్మి నారాయణ, మర్రి తిరుపతిరావులు అన్నారు. చిరంజీవి సేవలు రైతులకు ఎంతో అవసరమని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపాడు రైతులు బండి నాగేశ్వరరావు, బండి పుల్లయ్య, బలగాని నాగరాజు, మరీదు సైదులు, చిట్టిమోదు నాగేశ్వరరావు, నూతన మేనేజర్ శక్తివేలు, క్యాషియర్ జ్యోతి, బ్యాంక్ సిబ్బంది శ్రీను పాల్గొన్నారు.

## నేడు మండలంలో భట్టి పర్యటన



*మధిరరూరల్, జూన్ 29, ప్రభాతవార్త:*
మధిర మండలంలో ఆదివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటించనున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ తెలిపారు. మండలంలోని మాటూరు, చిలుకూరు, వంగవీడు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న శిలాఫలకాలను శనివారం ఆయన పరిశీలించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంశీకృష్ణ, అద్దంకిరవికుమార్, మెండెం వెంకన్న, పాల్గొన్నారు.

# ఇల్లెందులో పుర'పాలకుల' కుమ్ములాట

-ఎమ్మెల్యే సాక్షిగా ఛైర్మెన్, వైస్‌ఛైర్మెన్‌ల మధ్యభగ్గుమన్న విభేదాలు-సర్వసభ్య సమావేశంలో బూతుపురాణాలు, వ్యక్తిగత దూషణలు

-సహనం కోల్పోయి దాడికి దారితీసిన వైనం -ఇరువురిని నిలువరించిన తోటి కౌన్సిలర్లు

-ఛైర్మెన్, వైస్‌ఛైర్మెన్‌ల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే





ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పురపాలకంలో ఛైర్మెన్, వైస్‌ఛైర్మెన్‌ల మధ్య విభేదాలు మరోమారు సర్వసభ్య సమావేశం వేదికగా భగ్గుమన్నాయి. ముఖ్య అతిథిగా సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్ వ్యక్తి దూషణలు, బూతుపురాణాలతో సమావేశాన్ని రసాభాసగా మార్చారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సమావేశంలో ఎక్కువ శాతం మహిళా కౌన్సిలర్లు ఉన్నారని కూడా చూడకుండా బూతులు మాట్లాడుతూ ఒకానొక సమయంలో సహనం కోల్పోయి దాడులకు దిగి కొట్టుకునే స్థాయికి దిగజారడం చెప్పుకోదగ్గ విషయం. వివరాల్లోకి వెళితే శనివారం ఇల్లెందు పురపాలకం సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో పురపాలక అధికారులు ఎజెండాను ప్రవేశపెట్టారు. ఈ అజెండా విషయంలో పలు అంశాలపై వైస్ ఛైర్మెన్ జానీ కమిషనర్‌తో మాట్లాడే సమయంలో ఛైర్మెన్ జోక్యం చేసుకోవడంతో ఇరువురి మధ్య ముందుగా వాగ్వాదం నెలకొన్నట్లు సమాచారం. ఈ వాగ్వాదం కాస్త రసాభాసగా మారి ఒకరిపై ఒకరు మాటలు జారడంతో పాటుగా వ్యక్తిగత దూషణలతో ఒక్కసారిగా సమావేశ మందిరం హోరెత్తిపోయినట్లు సమాచారం. ఇరువురు మాటాల తూటాలను వదులుకుంటూనే సహనం కోల్పోయి దాడికి పాల్పడే స్థాయి వచ్చినట్లు కౌన్సిలర్లు మాట్లాడుకుంటుండటం గమనార్హం. ఈ క్రమంలోనే తోటి కౌన్సిలర్లు ఇరువురిని నిలువరించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలోనే ఈ తంతు మొత్తం జరగడంతో ఇరువురై వ్యవహారశైలిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. సమావేశంలో మహిళా కౌన్సిలర్లు ఉన్నారనే విషయాన్ని మరిచి ఇలా దూషణలు చేసుకోవడం సరికాదని అన్నట్లు సమాచారం. ఏది ఏమైనా మున్సిపల్ కార్యాలయం సమావేశమందిరంలో ఏకంగా సర్వసభ్య సమావేశంలో ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్‌ల మధ్య చోటుచేసుకున్న ఈ ఘటన పట్టణంలో చర్చనీయాంశంగా మారిందనే చెప్పొచ్చు. గతంలోనే ఇరువురి మధ్య అనేక సార్లు విబేధాలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పురపాలకంలో విధులు నిర్వమిస్తున్న కార్మికులు తమ సమ్మెను విరమించారు. గత మూడు రోజులుగా తమ సమస్యలను పరిష్కరించాలని సమ్మెకు దిగిన కార్మికులు శనివారం మున్సిపల్ సర్వ సభ్య సమావేశంకు విచ్చేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్యకు తమ సమస్యలను ఏకరువు పెట్టారు. తమకు న్యాయంగా రావాల్సిన ఏరియర్స్, పీఎఫ్, వేతన బకాయిలు, మేడే కానుకల విషయంలో అధికారులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యేకు విన్నవించారు. ప్రతి రోజు విధులు నిర్వహిస్తున్న తమకు వేతనాలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నామని ఎమ్మెల్యేకు విన్నవించారు. దీంతో వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య కమిషనర్‌ను పిలిపించి అడగగా మున్సిపాలిటీలో నిధులు లేవని అందువల్లనే కార్మికుల సమస్యలను పరిష్కరించలేకపోతున్నామని పేర్కొన్నారు. ఈ క్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ ఏరియర్స్, పీఎఫ్‌లను ఆగష్టు వరకు చెల్లిస్తామని కార్మికులకు హామీ ఇచ్చారు. పాఠశాలలు ప్రారంభమైనందున తమ పిల్లలకు కనీసం పుస్తకాలు సైతం కొనివ్వలేని దుస్థితిలో ఉన్నామని కనీసం మేడే కానుకనైనా చెల్లించాలని ఎమ్మెల్యేను వేడుకోగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మేడే కానుకను రెండు మూడు రోజుల్లో కార్మికులకు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. దీంతో సమ్మతించిన కార్మికులు తమ సమ్మెను విరమించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూనాయకులు యాకూబ్‌షావళి, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### తమ సమస్యలు పరిష్కరించకుంటే రాజీనామకు సిద్ధం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:



ఇల్లెందు పురపాలకం పరిధిలోగల 22వ వార్డులో అనేక సమస్యలు నెలకొని ఉన్నాని వార్డు సమస్యలను పరిష్కరించకపోతే కౌన్సిలర్ పదవికి రాజీనామాకైన సిద్ధమని కౌన్సిలర్ అంకెపాక నవీన్ అన్నారు. శనివారం మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో వార్డుకు చెందిన సమస్యలపై కమిషనర్‌కు వినతి పత్రం రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులో డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం, మిషన్ భగీరథ ట్యాంక్, అంబేద్కర్ భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా వార్డులో కుక్కల, కోతుల బెడద తీవ్రంగా ఉందని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని కమిషనర్‌ను కోరినట్ల పేర్కొన్నారు. సమస్యలపై సత్వరమే స్పందించి పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు.

## డి.టి శ్రీనివాసరావు సేవలు ప్రశంసనీయం



కామేపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:

డిప్యూటీ తాసిల్దార్ గుజ్జూరు శ్రీనివాసరావు అందించిన సేవలు ప్రశంసనీయమని జిల్లా రెవిన్యూ అసోసియేషన్ అధ్యక్షులు టి.సునీల్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ పుల్లయ్య, కామేపల్లి తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ అన్నారు.గుజ్జురు శ్రీనివాసరావు పదవి విరమణను పురస్కరించుకొని మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం నిర్వహించిన పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.డిటి బాధ్యతాయుతంగా సమర్థవంతంగా అంకితభావంతో విధులు నిర్వహించారని అన్నారు.సర్వీసులో అందించే విశిష్ట సేవలను బట్టి తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి సేవలను కొనియాడారు.పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించిన పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమంలో పులువురు తాసిల్దార్‌లు సైదయ్య, శ్రీనివాసరావు, స్థానిక తాసిల్దార్ కార్యాలయానికి చెందిన సీనియర్ అసిస్టెంట్ గుర్రం జ్యోతి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సక్రు నాయక్, జూనియర్ అసిస్టెంట్లు ఎం.రవి, జె.బావు సింగ్, ఆనంద్, జే.మదన్, ఎం.రమేష్, కన్నమాల శ్రీనివాస్, ఉపేందర్, కంప్యూటర్ ఆపరేటర్లు డి.రాజు, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదెకరాల వరకు సాగుచేస్తున్న రైతులకు రైతు భరోసా అందించండి

చంద్రుగొండ, జూన్ 29 - ప్రభాతవార్త:

పదెకరాల వరకు సాగు చేస్తున్న రైతులకు రైతు భరోసా అందించాలని రైతులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రైతు భరోసా పథకం అమలుకు ముందు రైతుల సూచనలు, సలహాలు తెలుసుకునేందుకు ప్రత్యేక అధికారులతో రైతులతో మహాజన సభలు నిర్వహించారు. శనివారం మండలంలోని గానుగపాడు సొసైటీ కార్యాలయంలో సంఘం ఛైర్మన్ చెవుల చందర్‌రావు అధ్యక్షతన పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీవో కుర్షీద్ హాజరై రైతు భరోసా అమలుకు సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. చెట్లు, పుట్ల, బీడు భూములకు కాకుండా పంటలు సాగు చేస్తున్న భూములకే సాగు సాయం అందించాలని సూచించారు. అదే విధంగా పట్టాదారు పాస్‌బుక్‌తో పనిలేకుండా రెవెన్యూ రికార్డులో నమోదైన పంట భూములకు పథకం వర్తింపజేయాలని కోరారు.

## ఉర్దూ పాఠశాలలో డిజిటల్ తరగతుల ప్రారంభం



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:

ఇల్లెందు పట్టణంలోని 20వ వార్డులో గల ఉర్దూ పాఠశాలలో డిజిటల్ తరగతులను ఎంఈవో పిల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. శనివారం పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతులను కౌన్సిలర్ మొగిలి లక్ష్మి, ఎంఈవో ప్రారంభించి మాట్లాడుతూ డిజిటిల్ తరగతుల ద్వారా విద్యార్థులకు విద్యాబోధన సలభతరంగా మారుతుందని అన్నారు. డిజిటల్ తరగతుల ద్వారా సామాజిక అంశాలతో పాటుగా వార్తలకు సంబందించిన అంశాలను సులభంగా చూడొచ్చని తెలిపారు. డిజిటల్ తరగతుల నిర్వహణలో బాగంగా గడిపర్తి వీరభద్రయ్య గుర్తుగా కుమారుడు గడిపర్తి శ్రీనివాస్‌రావు టీవీని వితరణగా అందజేశారని అందుకు ఆయనకు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం హాతీయ, స్వామి, బుచ్చయ్యత, తులసిరామ్, పాల్గొన్నారు.

## మాజీ పీసిసి అధ్యక్షుడు శ్రీనివాస్‌కు నివాళులు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

మాజీ పీసిసి అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్‌కు ఇల్లెందు పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. శనివారం శ్రీనివాస్ మృతి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్త చేశారు. పీసిసి అధ్యక్షుడిగా పార్టీ బలోపేతానికి ఆయన పడ్డ కృషి మరువలేమని ఓ గొప్ప నాయకుడిని కాంగ్రెస్ పార్టీ కల్పోయిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియోల్, ప్రధాన కార్యదర్శి జాఫర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్‌కోరి, పట్టణ మహిళా అధ్యక్షురాలు స్వరూప, ఉపాధ్యక్షుడు ఐజాక్, సినియర్ నాయకులు బోళ్ల సూర్యం, ఈశ్వర్‌గౌడ్, గుండంపల్లి సతీశ్, కమల్‌కోరి, బండారి రాములు, పర్రె శ్రీనివాస్, కంచర్ల శ్రీనివాస్, రామకృష్ణ, శంకర్‌చౌదరి, వర్మ, ప్రకాశ్ పాల్గొన్నారు.

## సాగు చేస్తున్న రైతుకే రైతు భరోసా

కామేపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:

కామేపల్లి సొసైటీ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎం.విజయ నిర్మల ఆధ్వర్యంలో రైతులతో ప్రత్యేక జనరల్ బాడీ సమావేశం శనివారం నిర్వహించారు. సొసైటీ ఛైర్మన్ గుజ్జర్లపూడి రాంబాబు మాట్లాడుతూ సాగు చేస్తున్న రైతులకు మాత్రమే ప్రభుత్వం రైతు భరోసా ఇస్తుందన్నారు. రైతులు నుండి జెడిఏ అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలోఅధికారులు ఎన్.ఉషారాణి, పి.జగదీష్ కుమార్,ఇందుమతి,ఏవో బి.తారాదేవి,సిఇవో గాదె నాగయ్య,ఏఇవోలుశ్రీకన్య,కె.ప్రతిభ,ఉష,మున్నీ,బి.జగదీశ్వర్, బి.మహేష్, పుచ్చకాయల వీరభద్రం,భట్టు పెంట్యా,భూక్యా జేత్రాం నాయక్, డి.వెంకటనర్సమ్మ,దేవెండ్ల యాదగిరి పాల్గొన్నారు.కాగా తాళ్లగూడెం నల్లమోతు లక్ష్మయ్య, గింజల నరసింహారెడ్డి, దమ్మాలపాటి సత్యనారాయణ, అజ్మీరా రాందాసు నాయక్,అజ్మీర అర్జున్ పాల్గొన్నారు.

# గండుగులపల్లి హైస్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్యే

## మద్యాహ్న భోజనం పరిశీలన

*దమ్మపేట, జూన్ 29 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గండుగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులకు తయారు చేసిన భోజనం పనితీరును పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ స్వగ్రామమైన గండుగులపల్లి పాఠశాలతో పాటు నియోజకవర్గంలోని ప్రతీ పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని విద్య వసతుల గురించి ప్రత్యేకంగా ప్రణాళికలు సిద్ధం చేసి ప్రతీ పాఠశాలలో కూడా ఉపాధ్యాయులు కాని, విద్యార్థులు కాని ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని అన్నారు.





పాఠశాలల్లో ఏ ఇబ్బంది వచ్చినా నాకు తెలపాలన్నారు. ఇదిలా ఉండగా అదే పాఠశాలలో అంగన్‌వాడీ టీచర్‌లకు నూతన విద్యా విధానంపై జరుగుతున్న ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను జారె పరిశీలించారు.

## ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి: జారె

ప్రజా సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాలు జారీ చేశారు. శనివారం మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుండి ఆయన పలు దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఒక్కరికి ఇబ్బంది కలగకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపిపి సోయం ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**


## కరుణించిన వరుణుడు హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



*దమ్మపేట,ఏజెన్సీ,జూన్,29,ప్రభాతవార్త*

;మండలంలోని అన్ని గ్రామలలో గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. వ్యవసాయ సిజన్ ప్రారంభం కావటంతో దుక్కి దున్ని వరి విత్తనాలు వేసిన రైతులుకు వర్షలకు మొక్కలు మొలకెత్తనున్నాయి. ఈ వర్షానికి చెరువులు, కుంటలలోకి ప్రవాహాలు చేరటంతో సిజన్ పై సానుకూల వాతవరణం నెలకొంది. మండలంలోని నాగుపల్లి, పట్వారిగూడెం, మొద్దులగూడెం, మందలపల్లి, అల్లిపల్లి, నాచారం, మల్కారం, రాచూరిపల్లి, గ్రామాల్లో వరి పంట అధికంగా పండుతుంది. దీనితో రైతులు వరి నార్లు పోసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. తాజ వర్షాతో రైతులకు ఊరట లభించింది. కొంత మంది దుక్కి దున్నని రైతులు వరి నార్లు పోసుకునేందుకు దుక్కి దున్నే పనులలో నిమగ్నమయ్యారు. ప్రస్తుత ఈ వర్షాలతో రైతుల అశలు చిగురించాయి. ప్రస్తుతానికి వరి, మొక్కజోన్నసాగుకు డోకాలేదు.

## అమెరికా సావనీర్‌లో సిద్ధాంతపు వారి రచనలకు స్థానం




*అశ్వారావుపేట టౌన్, జూన్ 29 ప్రభాతవార్త:*

తెలంగాణ అమెరికన్ తెలుగు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా కన్వెన్షన్ కోసం ముద్రించిన ప్రత్యేక సావనీర్‌లో అశ్వారావుపేటకు చెందిన రచనలకు స్థానం లభించింది. ఈ సంఘం వాషింగ్‌టన్‌లోని సిటెల్‌లో నిర్వహించిన మహాసభలో ప్రత్యేక సావనీర్‌ను విడుదల చేసింది. ఈ సావనీర్‌లో అశ్వారావుపేటకు చెందిన ప్రముఖ సాహితివేత్త డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు రచించిన తెలంగాణ సాహిత్య చరిత్రకు చేవ్రాలు పాల్కురికి సోమన అనే వ్యాసానికి, బాల కథకుడు సిద్ధాంతపు సాత్విక్ సాయికుమార్ వ్రాసిన అపాయంలో ఉపాయం అనే కథా రచనకు స్థానం కల్పించబడి ముద్రించబడ్డాయి. అమెరికా మెగా కన్వెన్షన్ సావనీ ర్‌లో తమ రచనలను ఎంపిక చేసిన సావనీర్ కమిటి చైర్మన్ గూడూరు శ్రీనివాస్, కమిటి సభ్యులకు రచయితలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచ వేదికపై మరోమారు అశ్వారావుపేట కీర్తిని ఇనుమడింప చేసిన రచయితల కృషి పట్ల సాహితివేత్తలు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలుహర్షంవ్యక్తం చేస్తున్నారు.

## వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టంకై పోరాడుదాం



*అశ్వారావుపేట రూరల్, జూన్ 29 ప్రభాతవార్త:*

వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టంకై పోరాడుదామని ఎఐపికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోకినేపల్లి ప్రభాకర్ పిలుపునిచ్చారు. శనివారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో డిటికి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో 60శాతం మంది వ్యవసాయ రంగంలో పనిచేస్తుండగా 14కోట్ల మంది వ్యవసాయ కార్మికులు ఉన్నారన్నారు. సేద్యం ప్రారంభం నుండి పంటల కోతల వరకూ వీరు పనులు చేస్తు చాలీచాలని జీతంతో జీవనం సాగిస్తున్నారన్నారు. కావున పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీసం రూ.600లకు పెంచాలని, సమగ్ర చట్టం చేసి 50 సంవత్సరాలు దాటిన వారికి నెలకు కనీస పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలని, ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని వ్యాదులకు ఉచితంగా వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, మడకం రాజులు, కట్టం శిరమయ్య, మడివి ముత్యాలు, కట్టం సంకూర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షునికి సన్మానం



*అశ్వారావుపేట రూరల్, జూన్ 29 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన దార రమేష్‌ను అశ్వారావుపేట మండల ఆర్యవైశ్యులు శనివారం కలుసుకొని ఘనంగా సత్కరించారు. కొత్తగూడెం పట్టణంలో దారా రమేష్‌ను కలుసుకొని శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల ఆర్యవైశ్య అధ్యక్షులు శీమకుర్తి శ్రీనివాసరావు, టౌన్ అధ్యక్షులు లోక్‌నాధ్ గుప్త, కొణిజర్ల ఉమామహేశ్వరరావు, ముత్త సుమాకర్, సంకా ప్రసాద్, తాతా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## భీమునిగూడెం పాఠశాలను సందర్శించిన పిఓ



*దమ్మపేట, జూన్ 29 ప్రభాతవార్త:*

భద్రాచలం ఐటిడిఎ పిఓ బి రాహుల్ శనివారం మండలంలోని భీమునిగూడెం గిరిజన గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. తరగతి గదులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల వాతావరణం బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో పాఠశాలలో విద్యాబోధనపై ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. తరగతి గదిలో విద్యార్థులతో కలిసి కూర్చొని ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను విని సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యా బోధన, సౌకర్యాలపై, ఇతర వసతులపై ఆరా తీశారు. విద్యార్థుల పట్ల ప్రత్యే శ్రద్ధ తీసుకోవాలని మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. అదే విధంగా 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో 10/10జిపిఎ మార్కులు సాధించిన విద్యార్థిని కొవ్వాసి జ్యోతి చందును అభినందిస్తూ మంచి కళాశాలలో జాయిన్ అయి ఉన్నత స్థానాలకు వెళ్ళాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిడి మనెమ్మ, పాల్వంచ ఎటిడిఓ చంద్రమోహన్, ఎపిఓ డేవిడ్‌రాజు, గోపాలరావు, ప్రధానోపాధ్యాయురాలు పద్మ, దాసు, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.



## సికిల్ సెల్ ఎనీమియా పైఅవగాహన



*దమ్మపేట,ఏజెన్సీ,జూన్,29,ప్రభాతవార్త ;*

అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో సికిల్ సెల్ ఎనీమియాపై విద్యార్దినిలకు శనివారం ప్రాధానోపాద్యాయులు తోలెం వెంకటేశ్వర్లు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సికిల్ సెల్ ఆనీమియా అనే వ్యాధి ఎమోగ్లోబిన్ పై ప్రభావితం చేసే రుగ్మతల సమూహమని రక్తాహినత, విపరితమైన కడుపు నొప్పి, చేతులు, కాళ్ళు వాపులు రావడం తరుచు ఇన్ఫెక్షన్‌కు గురి కావడం పెరుగుదలలో లోపం, దృష్ఠిలోపం మొదలగు లక్షణాలు ఉన్నట్లయితే సికిల్ ఎనీమియాగా గుర్తించాలన్నారు. ఈలక్షణాలు కలిగిన వ్యక్తులు వెంటనే ప్రభుత్వ అసుపత్రిలో చికిత్స తీసుకొవాలన్నారు. ఈ కార్యక్రమంలో తోలెం శ్రీనివాసరావు, రమణ, శ్యామల, లత, వెంకటరమణ, రామక్రిష్ణ, వీరభద్రం, శ్రీనం, కృష్ణ ప్రసాద్, రత్న, అనూష, లతదేవి, రమాదేవి, అనుజ్ఞ జ్యోతి, రజని, సత్యవతి, సురేష్ కృష్ణ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేట అభివృద్ధి కోసం నేడు యువకుల ప్రత్యేక సమావేశం

*దమ్మపేట, జూన్ 29 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో నేడు అనగా ఆదివారం యువకుల ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారు. దమ్మపేట అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికోసం యువకులు ఎలా ముందుకు వెల్లాలో, సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలో ముఖ్యంగా యువకులు రాజకీయాల్లోకి ఎందుకు రావాలో అనే అంశాలపై సమావేశం నిర్వహించనున్నారు. దమ్మపేట రైతువేదిక వద్ద దమ్మపేట యువతా మేలుకో అనే నినాదంతో ఉదయం 10.30కి ఈ సమావేశం జరుగుతుందని యువకులు సమావేశానికి హాజరు కావాలని కోరారు.

# ప్రపంచ కగార్ వ్యతిరేక దినం పాటించండి

**-మావోయిస్టు నేత ఆజాద్**

**చర్ల, ప్రభాతవార్త :**
జూన్ 1న ప్రపంచ కగార్ వ్యతిరేక దినం పాటించాలని భారత ప్రజాయుద్ధం అంతర్జాతీయ సంఘీభావ కమిటీ పిలుపునిచ్చిందని భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) భద్రాద్రికొత్తగూడెం - అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ (బికె -ఏఎస్ఆర్) కార్యదర్శి ఆజాద్ శనివారం పత్రికలకు విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. ముందుగా భారత ప్రజాయుద్ధ అంతర్జాతీయ సంఘీభావ కమిటీకు మా పార్టీ రెడ్‌సెల్యూట్ చేస్తుందని, ఇటీవల 2024 జనవరి నుంచి ఆపరేషన్ కగార్ పేరుతో ప్రజాయుద్ధాన్ని తుదకంటూ నిర్మూలించడానికి భారత కేంద్ర, రాష్ట్ర దోపిడి పాలకవర్గాలు ఒక్క నూతన సైనిక క్యాంపెయిన్‌ను చేపట్టి కొనసాగిస్తున్నావని పేర్కొన్నారు. ఈ సైనిక క్యాంపెయినింగ్‌లో ఇప్పటి వరకు 125 మందికిపైగా విప్లవ ప్రజలు, పార్టీ కార్యకర్తలను, నాయకత్వాన్ని పీఎల్‌జీఏ యోధులను హత్య చేశారని, వీరిలో ఆరు నెలల చిన్నారి నుంచి 60 సంవత్సరాలు దాటిన పౌరులు ఉన్నారని, వారందని స్మృతిలో విప్లవ జోహార్లు అర్పించి పీడిత ప్రజలపై ఈ ప్రభుత్వాలు తలపెట్టిన యుద్ధాన్ని తక్షణం నిలివేయాలని, ప్రజలపై కొనసాగిస్తున్న పాశవిక సైనిక దాడులను నిలిపి వేయాలని, అంతర్జాతీయ సంఘీభావ కమిటీ పిలుపును, భారత ప్రజలు, పీడిత ప్రజలు, కార్మిక, కర్షక విప్లవ ప్రజలు ఈ పిలుపును స్వాగతిస్తూ వీరికి విప్లవాందనాలు తెలియజేస్తుందని పేర్కొన్నారు. అమెరికా, యూరప్, లాటిన్ అమెరికా, ఆఫ్రికా ఆసియా ఖండంలోని పెక్కు దేశాలు భారత ప్రభుత్వాన్ని భారత ప్రజలపై తలపెట్టిన కగార్ దాడిని ఆపాలని డిమాండ్ చేస్తున్నామని, ఈ ప్రజాయుద్ధ సంఘీభావ కమిటీ పిలుపును భారత కమ్యూనిస్టు పార్టీ మావోయిస్టు, కేంద్ర కమిటీ కగార్ వ్యతిరేక దినం పాటించాలనే భాగంగా డివిజన్ వ్యాప్తంగా ఉన్న పలు విప్లవ సంస్థలు శక్తులు, ప్రజాస్వామిక వాదులు, పాత్రికేయులు, రచయితలు, కళాకారులు, ఆదివాసీ కార్యకర్తలు, వకీళ్ళు, కార్మిక కర్షక విద్యార్థులు, వివిధ రూపాలలో కగార్ సైనిక దాడులను ఖండిస్తూ పోలీసు చట్ట వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా విప్లవ ప్రతిఘాతుక ఆపరేషన్ కగార్‌ను ఓడిద్దాం, ఆపరేషన్ కగార్‌కు వ్యతిరేకంగా జూలై 1న నిరసన దినంగా పాటిద్దాం, భారత విప్లవోద్యమాన్ని పురోగమింపజేద్దాం, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) వర్ధిల్లాలి అంటూ ఆ లేఖలో నినాదాలు చేశారు.



## నూతన కమిషనర్‌ను కలిసిన నేతలు

**కార్పొరేషన్, జూన్ 29, ప్రభాతవార్త:**
నగరంలో నూతనంగా ఖమ్మం కార్పొరేషన్‌గా వచ్చినటువంటి అభిషేక్ అగస్త్యను శనివారం స్థానిక 7వ డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ సమక్షంలో కమీషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిజెపి అధికార ప్రతినిధి వెంకటనారాయణ యాదవ్, చిరంజీవి, సురేష్, నరేష్, మరికొంతమంది కారేపల్లి బిజెపి నాయకులు ఉన్నారు.

## మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం

**కార్పొరేషన్, జూన్ 29, ప్రభాతవార్త:**
ఖమ్మం నగరంలోని మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం 52వ డివిజన్‌లో శనివారం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య హాజరై వారు మాట్లాడుతూ రేపు జరగబోయే రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ఖమ్మం జిల్లా నుండి మాలలందరూ హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షులు తలారి రాధాకృష్ణ, జిల్లా నాయకులు కుమ్మరి వీరబాబు, కొప్పుల నరసింహారావు, పిరంగి నరసింహారావు, పిరంగి శ్రీను, మహిళ నాయకులు కాశిమల్ల భవాని పాల్గొన్నారు.

# మారుమూల గ్రామాలల్లో రెడ్‌క్రాస్ సేవలు

**-98 ఆరోగ్య వైద్య శిబిరాలు ఏర్పాటు**

**చర్ల, ప్రభాతవార్త :**
ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం ఆధ్వర్యంలో మారుమూల గిరిజన గ్రామాలకు ఇంటి వద్దనే వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రధానంగా వయోవృద్ధులు, దివ్యాంగులకు సహాయం కొరకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి కే.మదన్‌మోహన్, రాష్ట్ర ప్రోగ్రాం ఇంచార్జ్ స్వర్ణలత వారి నిర్దేశ్యంతో మొబైల్ కేర్ యూనిట్ ద్వారా వైద్యశిబిరాలు నిర్వహించినట్లు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కో.ఆర్డినేటర్ డా.ఎస్.ఎల్.కాంతారావు తెలియజేశారు. శనివారం చర్ల మండలంలోని కొత్తగట్ల గిరిజన గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి 90 మందికి మందులు వంపిణీ చేశారు. అదేగ్రామంలో , గుడిసెలపై పైకప్పులు కప్పుకోవడానికి 10 కుటుంబాలకు టార్పలిన్‌లను అందజేశారు. ఇప్పటి వరకు నిర్వహించిన వైద్యశిబిరాలలో 6350 మందికి వైద్య సహాయం అందించి, మందులు పంపిణీ చేశామని, గర్భిణీ స్త్రీలకు సికిల్‌సెల్ అనీమియా, తలసేమియా వ్యాధి నిర్ధారణ పరీక్షలు



నిర్వహించినట్లు పేర్కొన్నారు. డయాబెటిస్, హైపర్ టెన్షన్ వ్యాధుల సర్వే నిర్వహించగా, 280 మందికి షుగర్, 310 మందికి హైపర్ టెన్షన్‌తో బాధపడుతున్నట్లుగా తెలిసిందని, దాదాపుగా 6 శాతం పట్టణ ప్రాంతం కంటే తక్కువ నమోదైందని అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భద్రాచలం ఆధ్వర్యంలో మారుమూల ఆరోగ్య కేంద్రాలలో నేటి వరకు 98 వైద్యశిబిరాలు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో డా.వి.కామేశ్వరరావు, వై.సూర్యనారాయణ, జీ.రాజారెడ్డి, డా.సందీప్, డా.ఏఎస్సార్ చంద్రప్రసాద్, డా.భానుప్రసాద్, డా.పుల్లారెడ్డి, డా.దివ్యనయన్, డా.రేణుకారెడ్డి, పోడియం మొరలి సర్పంచ్, హెల్త్ అసిస్టెంట్‌లు తురం వేణు, ఆయా సరమ్మ, రాజ్యలక్ష్మి, ఏఎన్ఎం రవి, అది, మారుతీ నర్సింగ్ కాలేజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌మియా కుటుంబాన్ని ఓదార్చిన మంత్రి తుమ్మల

**ఖమ్మం కార్పొరేషన్, జూన్ 29, ప్రభాతవార్త:**
ఖమ్మంజిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ తండ్రి సయ్యద్ మహబూబ్‌మియా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. కాగా రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఖమ్మంఖిల్లాలోని వారి ఇంటికి వెళ్లి దివంగత మహబూబ్‌మియా కుటుంబ సభ్యులను ఓదార్చారు. సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు గౌస్‌తోపాటు పెద్ద కుమారుడు సయ్యద్ హాజీ, మరో కుమారుడు సయ్యద్ అన్వర్‌తో పాటుగా మహబూబ్‌మియా మనవళ్ల అయూబ్, అబ్రార్లను పరామర్శించి ఈ



సందర్భంగా ఆయన దివంగత మహబూబ్‌మియా మృతి పట్ల సంతాపం తెలియజేసి వారి కుటుంబ సభ్యులందరికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రితో పాటు ముఖ్య నాయకులు కార్యకర్తలు, డివిజన్ సభ్యులు పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్య సేవలో ప్రముఖులు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారిని శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి ఏ.వీ.రవీంద్రబాబు, సీఆర్ పీఎఫ్ డీఐజీ నారాజ్ పాల్ వర్మలు దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న అధికారులు, అర్చకస్వాములు దేవస్థాన మర్యాదలతో మేళతాళాల నడుమ ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, కత్తి శ్రీనివాస్ శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమెంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. హై కోర్టు న్యాయమూర్తి వెంట భద్రాచలం జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు, డీఐజీ వెంట సీఆర్‌పీఎఫ్ అధికారులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్య సన్నిధిలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి శనివారం పలువురు భక్తులు విరాళాలు సమర్పించారు. ఖమ్మం పట్టణానికి చెందిన ఎస్.భాస్కరరావు రూ.లక్ష అందజేయగా, హైద్రాబాద్‌లోని ప్రగతినగర్‌కు చెందిన ఆర్.పద్మనాథరావు, సుభద్రత దంపతులు రూ.50వేల విరాళాన్ని దేవస్థాన సూపరింటెండెంట్ లింగాల సాయిబాబాకు సమర్పించారు. అనంతరం శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## బాధ్యతల్ని సమర్ధవంతంగా నిర్వహించాలి

**క్రైం ఖమ్మం,జూన్ 29, ప్రభాతవార్త:**



విధి నిర్వహణలో బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ సూచించారు. ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ఎస్సైలుగా పదోన్నతి పొందిన వారిని శనివారం అభినందించారు. నీ మీద పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్లుగా రాణిస్తూ ఎస్సైలుగా పదోన్నతి పొందిన కె.సుబ్బారావు, జి.బీమా, ఏ.విష్ణుమూర్తిలను భుజం తట్టి బాధ్యతలను గుర్తు చేశారు.

# ఖమ్మంలో నేడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పర్యటన

## మధిర నియోజకవర్గంలో అభివృద్ధిపనులకు శంకుస్థాపన

## రాత్రికి మధిర క్యాంపు కార్యాలయంలో బస

**ఖమ్మం,ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:** డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటిస్తారు. హైద్రాబాద్ ప్రజాభవన్ నుంచి ఉదయం 7గంటలకు రోడ్డు మార్గాన ఖమ్మంకు బయలుదేరుతారు. ఖమ్మంకు చేరుకునే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా అధికార యంత్రాంగం,పార్టీ జిల్లా నాయకులు, శ్రేణులు స్వాగతం పలుకుతారు. ఉదయం 11గంటలకు ఆర్‌సిఎం చర్చ్ ఎదురుగా స్థంబాద్రి హాస్పిటల్‌ను ప్రారంభిస్తారు. అక్కడి నుంచి చింతకాని మండలం గాంధీనగర్‌కు చేరుకొని రూ.175లక్షలతో గాంధీనగర్ నుంచి బొప్పారం వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. ఆ



తరువాత మధిర మండలం వంగవీడు గ్రామానికి మధ్యాహ్నం1.15గంటలకు చేరుకుంటారు. రూ.30కోట్లతో బోనకల్లు ఆల్లపాడు-వంగవీడు బిటి రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేస్తారు. మధిర క్యాంపు కార్యాలయానికి మధ్యాహ్నం 2గంటలకు చేరుకుంటారు. బోజన విరామం అనంతరం మధ్యాహ్నం 3గంటలకు మధిర మండలం చిలుకూరు గ్రామంలోని శివాలయం వద్ద రూ.70లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. తరువాత మధిర మండలం మర్లపాడు గ్రామానికి చేరుకుంటారు.రూ.285లక్షలతో చిలుకూరు నుంచి దొడ్డదేవరపాడు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్తావన చేస్తారు. రూ.275లక్షలతో మర్లపాడు నుండి పెనుగొలను- సిద్దినేనిగూడెం వరకు బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు.

ఆ తర్వాత మాటూరు గ్రామానికి చేరుకొని రూ.50లక్షలతో మాటూరు నుంచి ముస్లీం కాలనీ, బిటి రోడ్డు పనులకు శంకుస్తాపన చేసిన అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారు.

ఆ తర్వాత రాత్రికి మధిర క్యాంపు కార్యాలయానికి చేరుకొని అక్కడే బస చేస్తారు. సోమవారం ఉదయం 7గంటలకు మధిర క్యాంపు కార్యాలయం నుంచి హైద్రాబాద్‌కు తిరుగు ప్రయాణం అవుతారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

# న్యాయవాదుల తరగతులు విజయవంతం

**ఖమ్మం లీగల్, జూన్ 29, ప్రభాతవార్త:** ఖమ్మంజిల్లా ఐఏఎల్ అధ్యక్షుడు షేక్ లతిఫ్ ఐఏఎల్ గౌరవ సభ్యుడు పి.అమర్‌చంద్, ఐఏఎల్ కార్యదర్శి జి.వి.లక్ష్మినారాయణ, మహిళా ప్రతినిధి షేక్ నస్రీన్‌లు అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ శనివారం పట్టణంలో జరిగిన న్యాయవాదులకు కేంద్రప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాల గురించి వరంగల్ సీనియర్ న్యాయవాది గంటా విద్యాసాగర్‌రెడ్డి అవగాహన కల్పించారు. పాత చట్టాల బ్రిటిష్ కాలం నాటి ఇండియన్ పీనల్ కోడ్ 1860, క్రిమినల్ ప్రోసిజర్ కోడ్ 1973, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్, సురాక్ష సంహిత, భారతీయ సాక్ష్యం చట్టం పేరుతో తీసుకొచ్చిన చట్టాల గురించి ఆయన కూలంకుశంగా న్యాయవాదులకు వివరించారు. షేక్ నస్రీన్‌లు అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఐఏఎల్ నేషనల్ కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్‌రావు, ఐఏఎల్ రాష్ట్ర అద్యక్షుడు పొట్ల మాధవరావు, తెలంగాణ బార్ కౌన్సిల్ సభ్యుడు దుస్సా జనర్ధాన్‌రావు, ఖమ్మం జిల్లా ఐఏఎల్ కార్యదర్శి ఓరుగంటి శేషగిరిరావు, ఐఏఎల్ సీనియర్ నాయకుడు, పి.పట్టాబి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యుడు కొల్లి సత్యనారాయణ, ఏడునూతల శ్రీనివాసరావు, బిచ్చాల తిరుమలరావు, నేరెళ్ల శ్రీనివాసరావు, ఎండి.పర్వేజ్, ఎం.సతీష్, రాకేష్, మధు, టి.సందీప్, సీనియర్,జూనియర్, మహిళా న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చేసింది ఏమీ లేక మతం పేరుతో కాలయాపన

**కార్పొరేషన్, జూన్ 29, ప్రభాతవార్త:**



గత పది సంవత్సరాల కాలంలో మానవుల ఆత్మస్థైర్యం దెబ్బతీసి, దేశ ప్రజలు కోసం చేసింది ఏమీ లేక మతం పేరుతో ప్రజల మద్య చిచ్చు పెడుతూ మోడీ కాలయాపన చేస్తున్నాడు అని రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల రవి ఆరోపించారు. సిపిఎం పార్టీ ఖమ్మం టూ కమిటి ఆద్వర్యంలో సుందరయ్యభవన్‌లో జరుగుతున్న రెండు రోజులు రాజకీయ శిక్షణ తరగతులు సందర్భంగా శనివారం జరిగిన బిజేపి మతోన్మాదం అనే క్లాస్‌ను రవి బోధించారు. తరతరాలుగా భారత్ దేశంలో అన్ని కులాలు, మతాలు,ఆచారాలు దేశ ప్రజలు ఎంతో ఐక్యంగా జరుపుకున్నారని కానీ గత పది సంవత్సరాల కాలంలో మతాలు మద్య బిజేపి ప్రభుత్వం ప్రధాని మోడీ చిచ్చు పెట్టి ఆ మంటల పొదలో చలి కాచుకుంటూ ఓట్లు దండుకున్నారని విమర్శించారు. దేశంలో అన్ని ప్రభుత్వ రంగాలను ప్రైవేటికరణ చేసి దేశాన్ని ఆర్దికంగా దివాళా తీసే విధంగా ముమ్మరంగా ప్రయత్నాలు మోడీ చేస్తున్నారని అని దేశంలో అసంతృప్తి రాకుండా మతాలు మద్య అగ్గి రాజుకునే విధంగా తన రాజకీయ ప్రయోజనాల కోసం మోడీ ప్రభుత్వం ప్రయత్నాలు చేసిందని ఆరోపించారు. రామాలయం పేరుతో రాజకీయాలు చేసి చివరకు నూతన అయోధ్య రామాలయం నిర్మాణంలో కూడా వందల కోట్లు అవినీతి నాసిరకం పనులకు పాల్పడ్డారు అని విమర్శించారు. రాబోయే కాలంలో బిజేపి విధానాలకు వ్యతిరేకంగా జరిగే రాజకీయ ఆందోళనల్లో పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొని మోడీ విధానాలను ప్రజల ముందు ఎండగట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.విక్రమ్, టూటౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్యవైశ్యుల సంక్షేమమే ధ్యేయం

## నగర ఆర్యవైశ్య సంఘ అధ్యక్షునిగా ఆదరించండి

## విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ పెనుగొండ ఉపేందర్‌రావు

**ఖమ్మం,జూన్ 29, ప్రభాతవార్త:** పేద, ధనిక తేడా లేకుండా ఖమ్మం నగరంలో ఆర్యవైశ్యుల ఐక్యత సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, నేడు ఖమ్మం వాసవి గార్డెన్‌లో జరిగే ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘ అద్యక్ష ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ కౌన్సిలర్, మాజీ నగర అద్యక్షులు పెనుగొండ ఉపేందర్‌రావు, నగర ఆర్యవైశ్యులకు విజ్ఞప్తి చేశారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెనుగొండ ఉపేందర్‌రావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ఎంతో మంది పేద, మద్యతరగతి ఆర్యవైశ్యులు ఉన్నారని అనేక సమస్యలతో జీవనం కొనసాగిస్తున్న వారిని ఐక్యం చేసి వారి సంక్షేమాభివృద్దే ద్యేయంగా పాటుపడతానని అన్నారు. 2015 నుండి 17 వరకు తాను ఆర్యవైశ్య సంఘం నగర అధ్యక్షునిగా పనిచేసిన సమయంలో అనేక సేవా కార్యక్రమాలు చేశానని గుర్తు చేశారు. అందులో 12వేల మందికి కార్తీకమాస వనసమారాధన, 220 మందికి సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతము, గాంధీజయంతికి అన్నదాన కార్యక్రమం, పేద ఆర్యవైశ్య పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, బూట్లు, డ్రెస్సులు, టైలు, నోటు పుస్తకాలు, బ్యాడ్జీలు, ప్యాడ్‌లు ఉచితంగా ఏర్పాటు చేశానని గుర్తు చేశారు. ఆదివారం జరిగే నగర ఆర్యవైశ్య సంఘ అధ్యక్ష ఎన్నికల్లో బ్యాలెట్ నెంబర్ 2పై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆర్యవైశ్యులను మరొక్కసారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేన్ మార్కెట్ కమిటీ సభ్యులు కందిబండ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించండి






## కలెక్టర్లకు సిసిఎల్ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్ ఆదేశాలు

**ఖమ్మం, జూన్ 29, ప్రభాతవార్త:** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కారానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ హైద్రాబాద్ నుంచి జిల్లా కలెక్టర్లతో పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్‌పుస్తకం, కోర్టు కేసు, కోర్టు వివాదంలో ఉన్న పట్టా పాస్‌పుస్తకం, డేటా కరెక్షన్, జిపిఏ, ప్రోహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టా పాస్ పుస్తకాల జారీ, నాలా,ఖాతా మెర్జింగ్, భూ సంబంధిత ఫిర్యాదులు, నాలా పిపిబి, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమీషనర్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తరువాత సంబంధిత ధరణి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో అప్డేట్ చేసి డిస్పోజ్ చేయాలని అన్నారు. ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి ఎల్0 పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. ప్రతి ఆసెంబ్లీ పరిధిలో ఎస్సీ,ఎస్టీ,బిసి, మైనారిటి విద్యార్థుల కోసం సమీకృత గురుకుల విద్యాసంస్థ ఏర్పాటుకు అనుకూలంగా 20ఎకరాల స్థలాన్ని గుర్తించాలని ఆయన అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ధరణి దరఖాస్తుల పరిష్కారం పూర్తి చేసి ఆన్‌లైన్‌లో పెండింగ్ ధరణి దరఖాస్తులు డిస్పోజ్ చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు జి.గణేష్, ఎల్.రాజేందర్, తహాశీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.




# బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పూర్తిస్థాయి రక్షణ చర్యలు పాటించాలి

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(పీపీ) వెంకటేశ్వరరెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 29 :* బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో పూర్తిస్థాయి రక్షణ చర్యలు పాటిస్తూ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పీకేఓసీ-4ను సందర్శించి వ్యూపాయింట్ ద్వారా క్వారీలో బొగ్గు ఉత్పత్తి ప్రక్రియ, యంత్రాల పనితీరు, లోడింగ్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మణుగూరు ఏరియాకు 2024-25 వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 126.5లక్షల టన్నులను సాధించేందుకు ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించుకో



వాలన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని భారీ వర్షాలవలన బొగ్గు ఉత్పత్తికి విఘాతం కల్గకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. మ్యాన్‌పవర్‌తో పాటు యాంత్రికశక్తిని సంపూర్ణంగా వినియోగించుకో వాలన్నారు. బొగ్గు సరఫరాలో ఎలాంటి ఆటంకం లేకుండా ప్రణాళికలు రూపొందించుకొని లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, పీకేఓసీ మేనేజర్ రాంబాబు, డీజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## బహుమతుల ప్రధానం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 29 :*



మణుగూరు ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో రోజుకు లక్షే లక్ష్యం ఉద్యోగుల కర్తవ్యం, వారి కుటుంబసభ్యుల పాత్ర సహకారం అనే అంశంపై శనివారం ఉద్యోగుల పిల్లలకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో పి.లక్ష్మిదుర్గశ్రీ ప్రథమ, ఎస్.ప్రణీత ద్వితీయ, టి.నిత్యశ్రీ తృతీయ బహుమతులు అందుకున్నారు. ఆర్టీసీ డిపో మేనేజర్ టి.స్వామి, ప్రభుత్వ వైద్యులు డాక్టర్ వెంకటనారాయణ, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్ సేవలు మరువలేనివి

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 29 :*



మాజీ మంత్రి, పీసీసీ మాజీ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ మరణించడం ఎంతో దురదృష్టకరమని, కాంగ్రెస్‌పార్టీ కోసం డీఎస్ చేసిన సేవలు మరువలేనివని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శనివారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. డీఎస్ మృతిపట్ల తీవ్ర సంతాపం ప్రకటించారు. 2004లో కాంగ్రెస్‌పార్టీని అధికారం సాధించడంలో డీఎస్ పాత్ర ఎంతో ఉందన్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని, దేశం కోసం యువత పనిచేయాలని కోరుకున్న వ్యక్తుల్లో ఆయన ఒకరని అన్నారు. అలాంటి మహనీయుడు మరణించడం ఎంతో బాధాకరమని, ఆయన మృతిపట్ల సంతాపం తెలిపారు.

## పదవి విరమణ పొందిన బాచినేని రాంబాబుకు సన్మానం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ భద్రాచలంలో సంఘ కార్యదర్శిగా పనిచేస్తూ శనివారం పదవి విరమణ చేసిన బాచినేని రాంబాబును సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. సుమారు 41 సంవత్సరాలుగా సహకార రంగంలో వివిధ సంఘాలలో, వివిధ హోదాలలో పనిచేసి, ఆయా సంఘాల రైతులకు వారు చేసిన సేవలను కొనియాడారు. సంఘ అధ్యక్షుడు అబ్బినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ .. ముందు ముందు సంఘంకు అవసరం ఉందని, కావున నా సలహాలు, సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కొమ్మనాపల్లి సత్యనారాయణ, బ్యాంకు మేనేజర్ శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు, రైతులు, రాంబాబు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ముట్టడిని జయప్రదం చేయాలి

**- సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 29 :*



వలస ఆదివాసీల సమస్యలపై జూలై 1న భద్రాచలం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన శనివారం మణుగూరు, అశ్వాపురం మండలాల్లోని వలస ఆదివాసీ గ్రామాల్లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. దశాబ్దాలుగా మారుమూల అడవుల్లో జీవిస్తున్న వలస ఆదివాసీ గిరిజనులను గత ప్రభుత్వం అసలు గిరిజనులే కాదని అవమానించిందన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం వలస ఆదివాసీ గిరిజనులకు కుల ధృవీకరణ పత్రాలు అందజేయాలన్నారు. ఏజెన్సీ గ్రామాల్లో పోడుభూములు సాగుచేసుకుంటున్న ఆదివాసీలకు పట్టాలిచ్చి సాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ముఖ్యంగా వలస ఆదివాసీ గ్రామాల్లో రక్షిత మంచినీరు, విద్యుత్, రహదారి సౌకర్యం, విద్య, వైద్య సదుపాయాలతో పాటు రేషన్‌కార్డులు అందజేయాలనే తదితర సమస్యలపై జూలై 1న భద్రాచలం ఐటీడీఏను ముట్టడించి ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వలస ఆదివాసీ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. గంగయ్య, భీమయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకనకదుర్గ అమ్మవారికి ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 29 :* సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలోని శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయంలో 12వ పుష్కర వార్షికోత్సవం సందర్భంగా శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రమేష్ ఆధ్వర్యంలో అత్యంత భక్తిశ్రద్ధలతో చండీయాగం, మహాకుంభాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పదోన్నతుల ఆర్డర్‌కాపీలు వెంటనే ఇవ్వాలి

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్)కు ఐఎఫ్‌టీయూ వినతి**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 29 :*



కొత్తగూడెం రీజియన్ స్థాయిలో ఈపీ ఆపరేటర్ల పదోన్నతుల ఆర్డర్‌కాపీలను వెంటనే అందజేయాలని కోరుతూ మణుగూరు ఏరియా ఐఎఫ్‌టీయూ నాయకుల ఆధ్వర్యంలో ఈపీ ఆపరేటర్లు శనివారం డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్‌కు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్‌పాషా, ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా పట్టుబడ్డ గంజాయి

**తరలిస్తున్న నిందితుల అరెస్ట్**

*పినపాక, జూన్ 29, ప్రభాతవార్త*



గంజాయి తరలిస్తున్న వ్యక్తులను ఇ.బయ్యారం పోలీసులు శనివారం పట్టుకున్నారు. సబ్ ఇన్స్‌పెక్టర్ వెంకప్పయ్య తెలిపిన వివరాల ప్రకారం.. అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తుల సమాచారం తెలుసుకున్న పోలీసులు ఏటూరు నాగారం -మణుగూరు ప్రధాన రహదారిలో ఉప్పాక బ్రిడ్జి వద్ద శనివారం సాయంత్రం వాహనాలు తనిఖీ నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లాకు చెందిన నలుగురు వ్యక్తులు షిఫ్ట్ డిజైర్ (టిఎస్ 26జి 0686) కారులో గంజాయిని తరలిస్తుండగా గమనించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 12 ప్యాకెట్లలో 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందిలు ఎ1-జాటోత్ సురేష్, ఎ2-జాటోత్ విజయ్, ఎ3-సునావత్ గణేష్, ఎ4-జాటోత్ భాస్కర్‌గా గుర్తించారు. వీరంతా అమర్‌సింగ్ తండా, తొర్రూరు మండలం, మహబూబాబాద్ జిల్లాకు చెందిన యువకులుగా గుర్తించారు. వీరిలో మొదటి ముద్దాయి హసన్‌పర్తి పోలీసు స్టేషన్, మోతుగూడెం పోలీసు స్టేషన్‌లో గతంలో గంజాయి కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని, వీరు నలుగురు ఒక ముఠాగా ఏర్పడి సీలేరు నుంచి గంజాయి కొనుగోలు చేసి వీరికి పరిచయం ఉన్న అనిల్ కుమార్, రాంబాబుల దగ్గర రెండు ప్యాకెట్లలో నాలుగు కిలోల గంజాయి తీసుకుని వీరికి జైలులో పరిచయం అయిన బూర్గంపాడుకు చెందిన మరోవ్యక్తి మునావర్ దగ్గర ప్యాకెట్లు కొనుగోలు చేసుకున్నారు. ఈ ప్యాకెట్లను కారులో హైదరాబాద్‌కు చెందిన సతీష్‌కు చేరవేసే క్రమంలో భద్రాచలం, అశ్వాపురం, మణుగూరు మీదుగా వెళ్తుతుండగా ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. అదుపులోకి తీసుకున్న నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని ఎస్ఐ వెంకటప్పయ్య తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ దిలీప్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బ్యాంకర్లు రుణమేళాలు నిర్వహించాలి: కలెక్టర్ జితేశ్ వి పాటిల్

కొత్తగూడెం కలెక్టరేట్, ప్రభాతవార్త: రైతులకు ప్రయోజనం చేకూరేలా వ్యవసాయ, గ్రామీణాభివృద్ధిశాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ బ్యాంకర్లు రుణమేళాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, బ్యాంకర్లతో రైతురుణాల పంపిణీ, స్వశక్తి సంఘాల రుణాల వసూలు, పీఎం స్వనిధి రుణాలు, ఎఫ్‌పీవోల ఏర్పాటు తదితర అంశాలపై కలెక్టర్ అధ్యక్షతన డీసీసీ, డీఎల్ఆర్‌సీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సహకరించాలని, రైతులు వారి రుణాలను రెన్యూవల్ చేసుకునేలా అవగాహనను కల్పించాలన్నారు. రైతుబంధు, బీమా, ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను అప్పుల పద్దులో జమచేసుకోవద్దని, దానికి సంబందించిన నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. బ్యాంకు అధికారులు నిర్దేశిత రూ.2710కోట్ల పంటరుణాల లక్ష్యానికి గతమార్చి చివరి వరకు 1400కోట్ల రుణాలను అందించామన్నారు. కలెక్టర్ పెండింగ్‌లో ఉన్న రైతు రుణాలను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.



రైతురుణాలను లక్ష్యానికి కంటే తక్కువ సంఖ్యలో ఇస్తున్న బ్యాంకుల మేనేజర్లను వివరణ అడిగారు. పట్టణాల్లో మెప్మా బృందాల వివరాలను బ్యాంకర్లకు అందించి రుణాల మంజూరికి చొరవ తీసుకోవాలని అధికారులకు సూచించారు. స్వశక్తి సంఘాల ఎన్‌పీఏ రుణాల వసూళ్లపై శ్రద్ధ చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు, రాయితీలపై ప్రజలకు అవగాహనను కల్పించాలని, యువతకు ఉపాధి అందించే విషయంలో చొరవ చూపాలని, కూరగాయల సాగు, నర్సరీలు, కోల్డ్ స్టోరేజీల ఏర్పాటు, వ్యవసాయ పనిముట్ల కొనుగోళ్లకు అవసరమైన రుణాలను మంజూరీ చేసి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ, బ్యాంకర్లు సమన్వయం పట్ల దృష్టి సారించాలన్నారు. ఉపాధి రుణ పథకాల పుస్తకాన్ని బ్యాంకర్లతో కలిసి కలెక్టర్ ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, లీడ్‌బ్యాంకు మేనేజర్ రామ్‌రెడ్డి, జిల్లా సంక్షేమాధికారి సంజీవరావు, ఉద్యాన శాఖాధికారి సూర్యనారాయణ, ఏడీఏ రవి, రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) ఎల్‌డీవో వృద్వీ, సుజిత్‌కుమార్, డీడీఎం నాబార్డు, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## 2న క్రీడా పాఠశాలకు ఎంపికకు జిల్లాస్థాయి పోటీలు

కొత్తగూడెం కలెక్టరేట్, జూన్29 - ప్రభాతవార్త: క్రీడల పాఠశాలలో ప్రవేశాలకు మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో ఎంపికయిన బాలబాలికలకు జిల్లాస్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి సంజీవరావు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాస్థాయి పోటీలను జూలై2న కొత్తగూడెం ప్రకాశం మైదానంలో ఉదయం 8గంటలకు ప్రారంభమవుతాయన్నారు. పోటీల్లో పాల్గొనే బాలబాలికలు విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికేట్స్, రెండు సెట్ల జిరాక్స్ పత్రాలు, ఆధార్‌కార్డు, పాఠశాల నుంచి వయస్సు, విద్యార్హత ధ్రువపత్రాలు, జనన ధృవీకరణ పత్రం, 3వతరగతి ప్రోగ్రెస్ రిపోర్టు, కమ్యూనిటీ సర్టిఫికేట్, పాస్‌పోర్టు సైజు ఫోటోలు(10) వెంట తెచ్చుకోవాలన్నారు.

## రైతు భరోసా పథకం ప్రతీ రైతుకు అందించాలి



జూలూరుపాడు, జూన్ 29 - ప్రభాతవార్త: రైతు భరోసా పథకం ప్రతీ రైతుకు అందించాలని జూలూరుపాడు సొసైటీ అధ్యక్షుడు బీమలపాటి బిక్షం అన్నారు. జూలూరుపాడు సొసైటీ కార్యాలయంలో ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకంపై రైతులకు సూచనలు, సలహాలు నిమిత్తం ప్రత్యేక మహాజన సభ సమావేశంలో డీఏవో బాబురావు మాట్లాడుతూ.... జిల్లాలోని రైతుల నుంచి రైతు భరోసా పథకంపై అభిప్రాయాలు సేకరించి ఆ అభిప్రాయాలను ప్రభుత్వానికి పంపుతామని, రైతులు రైతు భరోసా పథకంపై సూచనలు, సలహాలు తెలియజేయాలని కోరారు. సొసైటీ అధ్యక్షుడు బిక్షం మాట్లాడుతూ... రైతు భరోసా పథకంపై రైతుల సలహాలు రికార్డు చేసి పంపుతామని, రైతుల అభిప్రాయాలను గౌరవిస్తామని, అర్హత కలిగిన ప్రతీ రైతుకు రైతు భరోసా పథకం వర్తింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు వ్యవసాయ సంచాలకులు డి.రమేష్, సొసైటీ మానిటరింగ్ అధికారి లక్ష్మీ హరిత, సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## రైతుల పంట రుణాలు మొత్తం మాఫీ చేయాలి



జూలూరుపాడు, జూన్ 29 - ప్రభాతవార్త: గతంలో సహకార సంఘాలు బ్యాంకుల ద్వారా రైతులు తీసుకున్న రుణాలను ఎటువంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోత్ కృష్ణ డిమాండ్ చేశారు. రైతుల రుణాలను ఎటువంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని కోరారు. స్థానిక సహకార సంఘం అధ్యక్షుడు బీమలపాటి బిక్షంకు వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా రెండు లక్షలు తక్షణమే రుణమాఫీ చేయాలని ఆయన కోరారు. గతంలో మాన్యువల్ పహాణీలపై రైతులు రుణాలు తీసుకున్నారని, 2012లో సీలింగ్ భూములు అసైన్మెంట్ భూములు కలిగిన రైతులు కూడా రుణాలు తీసుకున్నారని, వీరి రుణాలు మొత్తం బకాయిలుగానే అధికారులు చూపెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టాదారు పాస్ పుస్తకాలు ఉన్న వారి రుణాలను మాఫీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజా పంథా జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు, బానోత్ ధర్మ, రైతులు గుగులోత్ రామచంద్ర పాల్గొన్నారు.

## ధరణి అర్జీల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వాలి: కమీషనర్ నవీన్ మిట్టల్



కొత్తగూడెం కలెక్టరేట్, జూన్29 - ప్రభాతవార్త: ధరణి అర్జీ (దరఖాస్తు)ల పరిష్కారాలకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాలని సీసీఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. శనివారం పలు జిల్లాల కలెక్టర్లతో ఆయన నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ పాల్గొన్నారు. ఈ సమావేశం కమీషనర్ మాట్లాడుతు జూన్ 15 నుంచి 28 వరకు పెండింగ్‌లో ఉన్న ధరణి అర్జీలపై తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్ఆర్ఐ పట్టా పాస్‌పుస్తకం, న్యాయస్థానాల్లో ఉన్నవి, పాసు పుస్తకాల్లో మార్పులు - చేర్పులు, జీపీఏ, ప్రోహిబిటెడ్ ప్రాపర్టీ, నూతన పట్టాలు, పాసు పుస్తకాల జారీ, ఖాతాల అనుసంధానం (మెర్జింగ్), భూ సంబందిత ఫిర్యాదులు, నాలా సీసీబీ, పెండింగ్ మ్యూటేషన్, సక్సెషన్, అర్బన్ ల్యాండ్ మొదలగు అంశాలపై వచ్చిన దరఖాస్తులను పరిష్కరించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కలెక్టర్లకు సూచనలు చేశారు. అందుబాటులో ఉన్న రికార్డులతో క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. ఆధార్ బయోమెట్రిక్ వేలిముద్రల స్వీకరణకు సంబందించిన ఎల్ఓ పరికరాల గడువు ముగిసినందున ఎల్1 బయోమెట్రిక్ పరికరాలను అన్ని జిల్లాలకు పంపించామన్నారు. వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలోని ధరణి దరఖాస్తులను వారంలో పరిష్కరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీవోలు మధు, దామోదర్‌రావు, తహసిల్దార్లులు పాల్గొన్నారు.

# నాణ్యతలేని సరుకు పంపిణీపై విచారణ జరపాలి

జూలూరుపాడు, జూన్ 29 - ప్రభాతవార్త: అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న పప్పు, పసుపు, కారం, గుడ్లు నాణ్యమైనవి సరఫరా చేయాలని, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్ సంబంధిత ఐసీడీఎస్ జిల్లా డీడబ్ల్యూవో అధికారులకు విజ్ఞప్తి చేశారు. శనివారం జూలూరుపాడులో జరిగిన అంగన్‌వాడీ కార్యకర్తల సమావేశంలో ప్రసాద్ మాట్లాడుతూ.... ఐసీడీఎస్‌కు ప్రభుత్వం వేల కోట్లతో గర్భిణీ, బాలింత, శిశు సంరక్షణ, పౌష్టికాహారం అందించాలని, కందిపప్పు, పోపులు, పసుపు, కారం, గుడ్లు సరఫరా చేయాల్సిన గుత్తేదారు పురుగులు పట్టిన, బూజుపట్టిన, నాసిరకం వస్తువులను సరఫరా



చేస్తున్నారని ఆరోపించారు. ఇండెంట్ ప్రకారం గుడ్లు, పప్పు, నూనెలు అందించడం లేదని, ప్రభుత్వం లక్ష్యాన్ని ప్రజాధనం గుత్తేదారులు పసిపిల్లలు నోటి కాడ సొమ్మును లూటీ చేస్తున్నారని అన్నారు. బాధ్యులపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముత్యాల విశ్వనాథం, సాయి, భూక్యా లలిత, సునీత, రమాదేవి, స్రవంతి, సోనీ, లలిత పాల్గొన్నారు.

## నాసా ఫలితాల్లో శ్రీచైతన్య పాఠశాల విద్యార్థుల విజయభేరి



కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 29 - ప్రభాతవార్త: 2023-24 అకడమిక్ సంవత్సరానికి గాను జరిగిన నాసా స్పేస్ సెటిల్‌మెంట్ పోటీల్లో స్థానిక కొత్తగూడెం భజనమందిరం రోడ్‌లో ఉన్న శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు విజయభేరి ఎగురవేశారు. పాఠశాల తరఫున రెండు ప్రాజెక్టులను నాసా పోటీలకు పంపించగా ఒక ప్రాజెక్టుకు అంతర్జాతీయ స్థాయిలో మూడవ బహుమతి లభించింది. ఆప్టిమిస్ట్ అనే ప్రాజెక్టుకు బహుమతిలభించింది. ఈ సందర్భంగా కొత్తగూడెం జోన్ శ్రీచైతన్య పాఠశాల ఏజీఎం జయప్రకాష్ బహుమతులు గెల్చుకున్న విద్యార్థులను అభినందించారు. పోటీల్లో గెల్చుకున్న మెమోంటోలను బహుకరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ వీఎస్ఎస్ మూర్తి మాట్లాడుతూ... విజ్ఞాన రంగంలో రోజు అనేక విప్లవాత్మక అంశాలను అవగాహన చేసుకొని నూతన ఆవిష్కరణలు చేయాలని కోరారు. పాఠశాల కో ఆర్డినేటర్ వెంకట్, డీన్ రామకృష్ణ, సీ ఇంచార్జి హరికృష్ణ, భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు రాముడు బహుమతులు గెల్చుకొని విద్యార్థులను అభినందించారు.

# రైతు భరోసా పథకం ప్రతీ రైతుకు అందించాలి

## - సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు





కొత్తగూడెం, జూన్ 29 - (ప్రభాతవార్త): రైతు భరోసా పథకాన్ని జిల్లాలోని ప్రతీ రైతుకు అందించాలని కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు అన్నారు. కొత్తగూడెం ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా పథకంపై రైతులకు సూచనలు,సలహాలు చేశారు. ప్రత్యేక మహాజన సభ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా పథకంపై రైతుల సలహాలను రికార్డు చేసి ప్రభుత్వానికి పంపుతామని, రైతుల అభిప్రాయాలను గౌరవిస్తామని, అర్హత కలిగిన ప్రతీ రైతుకు రైతు భరోసా పథకం వర్తింపజేయాలని అన్నారు. ఈ ప్రత్యేక మహాజన సభలో సొసైటీ డైరెక్టర్, రైతులు తెలియజేసిన అభిప్రాయాలను రికారునడ చేసి ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని అన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఆదర్శ రైతులు అయిన వేల్పుల మల్లేష్, తాళ్లూరి పాపారావు, గొట్టిపాటి వెంకటేశ్వర్లును ఆయన శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు మాట్లాడతూ... జిల్లాలోని రైతుల నుంచి రైతు భరోసా పథకంపై అభిప్రాయాలు సేకరించి ఆ అభిప్రాయాలను ప్రభుత్వానికి పంపుతామని, రైతులు రైతు భరోసా పథకంపై సూచనలు, సలహాలు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు వ్యవసాయ సంచాలకులు ఏడీఏ రమేష్, సొసైటీ ఉపాధ్యక్షులు కూచిపూడి జగన్నాథపురం, మానిటరింగ్ అధికారి సోమయ్య, డీసీసీ బ్యాంకు కొత్తగూడెం మేనేజర్ శాంతరాగమయి, చుంచుపల్లి మండల అగ్రికల్చర్ అధికారి రాజేశ్వరి, సుజాతనగర్ ఏవో నర్మద, కొత్తగూడెం ఏవో గోపాలరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ డైరెక్టర్లు వేల్పుల మల్లేష్, బండి అమృతరావు, తీట్ల విజయకుమారి, పోటు వెంకటేశ్వరరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, కంటెం సత్యనారాయణ, సొసైటీ సెక్రటరీ వంద్ల సారయ్య, ఆదర్శ రైతులు తాళ్లూరి పాపారావు, గొట్టిపాటి వెంకటేశ్వర్లు, రైతులు ధర్మరాజుల శ్రీహరి, మురిపిటి శ్రీనివాస్, తాళ్లూరి ధర్మారావు, కొమారి రవీందర్, కోటేష్, ఇంటూరి జనార్ధన్‌రావు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ**

## ధర్మపురి మరణం పట్ల సంతాపం తెలిపిన కొత్వాల

పాల్వంచ, జూన్ 29 - (ప్రభాతవార్త): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా, పీసీసీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసిన ధర్మపురి శ్రీనివాస్ అకాల మరణం బాధాకరం అని డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. డి.శ్రీనివాస్ మృతిపట్ల సంతాపం తెలిపారు. సామాన్య స్థాయి నుంచి ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నత స్థాయికి ఎదిగి, రాజకీయ నేతలందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. డీఎస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి కొత్వాల తెలిపారు.

## మాజీ పీసీసీ అధ్యక్షుడి మృతికి సంతాపం



పాల్వంచ టౌన్, జూన్ 29 - (ప్రభాతవార్త): అజాత శత్రువు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షుడు డి.శ్రీనివాస్ ఆకస్మిక మృతి పట్ల పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు, కో ఆర్డినేటర్ బద్ది కిషోర్‌లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డి.శ్రీనివాస్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రెండు సార్లు అధికారంలోకి వచ్చిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం విశేష కృషి జరిపారని, ట్రబుల్ షూటర్‌గా కాంగ్రెస్‌లో నాయకులందరినీ ఏకతాటిపై నడిపించిన ఘనత ఆయనదేనని, తెలంగాణ ఏర్పడటంలో సోనియా గాంధీని ఒప్పించడంలో విశేష కృషి జరిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో భట్టు మురళి నాయక్, దొప్పలపూడి సురేష్, కొమరాజు విజయ్, చింతా నాగరాజు, కాల్వ భాస్కర్, సాదం రామకృష్ణ, పెంకి శ్రీను, బీఎన్ చారీ, మిర్యాల కమలాకర్, రమేష్, నందిని, ఏలూరి రామారావు, మధు, అరిగే గోపి, పిలక రమేష్, లక్ష్మణ్, భార్గవ్, లింగ్యా నాయక్, బాబు, వీరమల్లు, గణేష్, వేమా రాంబాబు పాల్గొన్నారు.

# వాడివేడిగా జరిగిన ఉపాధి హామీ ఓపెన్ ఫోరం

**సామాజిక తనిఖీలో వెలుగుచూసిన నిజాలు**

**ఈజీఎస్ పనులను పరిశీలించని మండల స్థాయి అధికారులు**

**ఆశావర్కర్ అంగనవాడి టీచర్లకు మస్టర్లు**

**ఒకరివంతుకి మరొకరు పనికి**



ఆళ్లపల్లి,జూన్ 29 (ప్రభాతవార్త): మండలకేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామిపథకం 3 విడత సామాజిక తనిఖీలలో భాగంగా శుక్రవారం వాడివేడిగా జరిగింది. ఈ ఓపెన్ పోరంలో అడిషనల్ డీఆర్‌డిఏ పీడీ రవి అంబాస్ పర్సన్ నాగ ప్రకాష్ సోషల్ ఆడిట్ అనూష విజిలేన్స్ రమణ ఇన్‌చార్జ్ ఎంపిడీఓ బత్తిన శ్రీనువాసరావు ఎంపిపి కొండ్రు మంజు భార్గవి వైస్ ఎంపిపి రేసుఎల్లయ్య ఆధ్వర్యంలో ఘరం ఘరంగా వాడి వేడిగా ఉపాధిహామి ఓపెన్ పోరంలోప్రజావేదికగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం లాగానే సామాజిక తనిఖీ బృందం పంచాయితీలో మహాత్మగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకంలో పనిచేసిన వర్క్ ఐడీలు వివిదపనులలో తనిఖీ చేసి ఓపెన్ పోరంలో ఎన్నో వెలుగు చూసిన నిజాలు బయట పడ్డాయి. అన్ని పంచాయితీలలో కార్యదర్శులు రోజుగారి దీవాస్ ప్రతినెల చివరివారంలో నిర్వహించాలి కాని ఎవరు నిర్వహించచడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పని జరిగే ప్రదేశంలో మూడు పోటోస్ తీసేది ఉండగా ఒకే రకం పోటో తీయడంపై ఈజీఎస్ అధికారులు పై మండి పడ్డారు.చేరువులో చేసిన మట్టి పనులకు చేసిన పనికి కంటే ఎక్కువ మస్టర్లు వేసి డబ్బులు తీసారని ఆశావర్కర్ అంగనవాడి టీచర్‌కి మస్టర్లు వేసి డబ్బులు చెల్లించారని ఈజీఎస్ పనులు పై మండల అధికారులు నిర్లక్ష్యం ఉందని ఎవరిని విడిచి పెట్టెదేలేదని వారినుండి రికవరి చెపిస్తామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు ప్రజలు పీల్డ్‌అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సమీక్షా సమావేశం





కొత్తగూడెం లీగల్, జూన్ 29 - (ప్రభాతవార్త): పోలీస్ అధికారులతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కోర్టు ప్రాంగణంలోని మీటింగ్ హాల్‌లో జరిగని సమీక్షా సమావేశంలో జిల్లా ప్రధానన్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ.... 2017 నుంచి 2020 వరకు పెండింగ్‌లో ఉన్న కేసుల వారంట్లు త్వరితగతిన అనుసరించాలని లేనిచో జమీన్‌దారులకు నోటీసులు ఇచ్చి పిలిపించాలని ఆదేశించారు. త్వరలో జిల్లాలో ఎస్సీ, ఎస్టీ కోర్టు రాబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా లీగల్ సర్వీస్ సెక్రటరీ భానుమతి, న్యాయమూర్తులు బత్తుల రామారావు, సాయిశ్రీ, శివనాయక్, డీసీఆర్బీ డీఎస్పీలు మల్లయ్యస్వామి, సతీష్‌కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాధాకృష్ణమూర్తి, ఏపీపీ వెలగల నాగిరెడ్డి, రావి విజయకుమార్, పీపీడీ లక్ష్మీ, ఏపీపీలు లావణ్య, విశ్వశాంతి, ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ కరంచంద్ టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు, అన్నపురెడ్డిపల్లి సబ్ ఇన్‌స్పెక్టర్ కోర్టు డ్యూటీ కానిస్టేబుల్ లైజన్ ఆఫీసరులన, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, భద్రాచలం జైలర్, ఇల్లెందు జైలర్, జిల్లాలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## సంస్థకు అందించిన సేవలు విలువైనవి



కొత్తగూడెం సింగరేణి, జూన్29 - (ప్రభాతవార్త): సంస్థ అభ్యున్నతికి విలువైన సేవలను అందించారని జీఎం(ఈఅండ్ఎం) సీహెచ్‌వీఎస్ నవీన్‌కుమార్‌ను పలువురు సింగరేణి అధికారులు అభినందించారు. ఈనెల 30న ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. పలువురు అధికారులు ఈఅండ్ఎం, పర్చేజ్ విభాగాల్లో ఆయన అందించిన సేవలు, అంకితభావంతో చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్(పీఅండ్‌పీ) వెంకటేశ్వర్‌రెడ్డి, జీఎంలు రవికుమార్, సురేష్‌బాబు, వెంకటేశ్వరరావు, జగన్మోహన్‌రావు, బీఆర్.దీక్షితులు, మోహన్‌రెడ్డి, సూర్యనారాయణ, సుబ్బారావు, సాయిబాబు, జేవీఎల్ గణపతి, బి.శ్రీనివాసరావు, ఎస్‌వి.రామమూర్తి, ఎండీ.జైనలుద్దీన్ పాల్గొన్నారు.

## దగ్ధమైన బిర్యాని పాయింట్‌ను సందర్శించిన కొత్వాల

పాల్వంచ క్రైం, జూన్ 29 - (ప్రభాతవార్త): బీసీఎం రోడ్‌లోని వెల్కకం బిర్యానీ పాయింట్‌లో శనివారం తెల్లవారు జామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధం కాగా డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు సందర్శించారు. దగ్ధమైన ఫర్నీచర్, ఇతర సామాగ్రిని పరిశీలించారు. బిర్యానీ పాయింట్ యజమాని సయ్యద్ అజీమ్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రికల్ ఏఈ ప్రతాప్‌తో మాట్లాడారు. ప్రమాదశాత్తు జరిగిన నష్టానికి కొంత మేర పరిహారం అందేలా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

## 2న క్రీడాపాఠశాలలో ప్రవేశాలకు ఎంపికలు

కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 29 - (ప్రభాతవార్త): తెలంగాణ క్రీడల పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశాల కోసం జూలై 2వ తేదీన జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మండల స్థాయి నుంచి ఎంపికైన బాలబాలికలకు 2వ తేదీ ఉదయం 8 గంటలకు కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో ఎంపికలు జరుగుతాయని, విద్యార్థులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్లు జిరాక్సులు తప్పనిసరిగా తమవెంట తెచ్చుకోవాలని సూచించారు.

## పదవీ విరమణ పొందిన అధికారికి సన్మానం

రుద్రంపూర్, జూన్ 29 - (ప్రభాతవార్త): సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని జీఎం కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ పొందుతున్న డిప్యూటీ పర్సనల్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న పోగుల సత్యనారాయణ ఆదివారం పదవీ విరమణ చేయనున్నారు. 37 సంవత్సరాలుగా సర్వీస్ పూర్తి చేసుకొని 61 సంవత్సరాలు పూర్తిఅయి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా వారిని జీఎం శాలెంరాజు శాలువ కప్పి సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం కోటిరెడ్డి, ఏజీఎం దుర్గాప్రసాద్, ఏజీఎం ఫైనాన్స్ హనా సుమలత, గుర్తింపు సంఘం అసిస్టెంట్ సెక్రటరీ గట్టయ్య, ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, డీజీఎం సదానందం, డీజీఎం ఐడీ యోహాన్, డీజీఎం పర్సనల్ శివకేశవరావు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు, పర్చేస్ డిపార్ట్‌మెంట్ ఇంచార్జి మాధవ్, ఐటీ మేనేజర్ శేషశ్రీ పాల్గొన్నారు.

# రైతు భరోసాపై సూచనలు స్వీకరించిన డీఏవో

కారేపలి, జూన్ 29, ప్రభాతవార్త :

సాగు చేసే ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వడంతోపాటు పది ఎకరాలు మార్జిన్గా విధించి రైతులకు రైతు బీమా సౌకర్యం కల్పించాలని పలువురు రైతులు సూచనలు చేశారు మండల కేంద్రమైన కారేపల్లి సహకార సంఘం ఆవరణలో శనివారం జరిగిన రైతు భరోసా పై జరిపిన అభిప్రాయ సేకరణలో రైతులు ప్రభుత్వానికి పలు సూచనలు చేశారు సుబాబుల్ జమాయిల్ పంటలు కూడా పెట్టుబడి సాయం



అందజేయాలని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు అదేవిధంగా ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉండే విధంగా విత్తనాలు ఎరువులపై సబ్సిబీ అందజేస్తే బాగుంటుందనేది తెలిపారు దాదాపు అనేకమంది రైతులు ఐదు నుండి పది ఎకరాల లోపు సాగు చేస్తున్న రైతులకు రైతు భరోసా కల్పించాలని కోరుతూ రైతు బీమా పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు రైతు భరోసా ( పంట పెట్టుబడి సహాయ పథకం ) అమలు రైతుల



అభిప్రాయాలను అనుగుణంగా ఉంటుందని జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల అన్నారు కారేపల్లి సొసైటీ కార్యాలయ అవరణంలో రైతు బంధుపై అభిప్రాయ సేకరణకు ప్రత్యేక మహాజన సభను సంఘం అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిధిగా జిల్లా వ్యవసాధికారి విజమనిర్మల హాజరై మాట్లాడుతూ రైతు భరోసా పథకం రూపకల్పనకు రైతుల సలహాలు, సూచనలు తీసుకుటుంన్నారు. రైతు బంధులో అనర్హులు లబ్ధిపొందుతున్నారనే అరోపణలపై ప్రభుత్వం క్షేత్రస్థాయిలో రైతుల సూచనలు తీసుకుంటుందన్నారు. కారేపల్లిలో జరిగిన మహాజన సభలో రైతుల సూచనలును క్రోఢీకరించి ప్రభుత్వానికి పంపటం జరుగుతుందన్నారు సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతు భరోసాలో ఎకరాకు రూ. 15 వేలు రైతుకు అందించే క్రమంలో అర్హులకు దక్కేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రైతులకు పంటల భీమా అమలు చేసి ఆదుకోవాలని కోరారు సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా, రుణమాఫీ అందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, ఏవో కే. ఉమామహేశ్వర్‌రెడ్డి, అసిస్టెంట్ రిజిష్టార్ ఎన్. ఉషారాణి, సీనియర్ ఇన్‌స్పెక్టర్లు పీ. జగదీష్ కుమార్, వీ. ఇందుమతి, కొత్తూరి రామారావు, దేగల ఉపేందర్, వడ్డే ఆదిలక్ష్మి, మధ్యాహ్నపు శ్రీనివాస్, కార్యదర్శి బల్లు



హనుమంతరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, నాయకులు దారావత్ భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు, వడ్డే అనంతరామయ్య, బానోత్ వీరభద్రం, పాలిక లింగయ్య, సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, నాయకులు ముండ్ల ఏకాంబరం, ముక్కా సీతారాములు, బీఆర్ఎస్ నాయకులు పెర్ని వెంకటేశ్వరరావు, సుడిగాలి మన్మధరావు, సీపీఐ నాయకులు చెన్నంశెట్టి బూషయ్య తదితరులు పాల్గొన్నారు.




కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## గంగమ్మ తల్లి ఆలయంలో ద్వారబంధ కార్యక్రమం



కారేపల్లి, జూన్ 29,, ప్రభాతవార్త :

యాదవుల ఆరాధ్య దైవం (గ్రామ దేవత) గా భావించే గంగమ్మ తల్లి గుడి నిర్మాణంలో భాగంగా సోమవారం ద్వార బంధం కార్యక్రమం నిర్వహించబబునని గ్రామ పెద్దలు తెలిపారు. శనివారం కారేపల్లి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న సుబ్బయ్య కుంట సమీపంలో ని గంగమ్మ తల్లి ఆలయంలో యాదవులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ పెత్తలు మాట్లాడుతూ ద్వారబంధ కార్యక్రమాన్ని నిర్వహించి, త్వరలోనే ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రారంభ దిశగా అడుగులు వేయాలని చర్చించామన్నారు. సోమవారం ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమం నిర్వహించబడునని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గోని, తల్లి ఆశీస్సులు పొందాలని కోరారు.

## శాంతి నిలయంలో సమ్మయ్య 3వ వర్ధంతి

వైరా, జూన్29,ప్రభాతవార్త:

మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణానికి చెందిన అగ్రికల్చర్ అండ్ సెరికల్చర్ ఆఫీసర్ పసుపులేటి సమ్మయ్య 3వ వర్ధంతిని బోనకల్‌లోని మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు శనివారం ఘనంగా నిర్వహించారు. సమ్మయ్య భార్య కరుణ అన్నదానం నిర్వహించారు. మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ అమ్మనాన్నలు లేని అనాధ దివ్యాంగ చిన్నారుల మధ్య సమ్మయ్య వర్ధంతిని నిర్వహించిన కరుణను ప్రత్యేకంగా అభినందించారు. మానవత్వంతో ప్రతిఒక్కరూ దివ్యాంగులను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి కరుణ, శ్రీలక్ష్మి, సారిక, ప్రణవి, సమ్మయ్య, కుమారులు పసుపులేటి ప్రశాంత్, పసుపులేటి వివేక్, శాంతి నిలయం, నిర్వాహకులు సిస్టర్ ఆల్ఫీ, సిస్టర్ బిజిలీ, సిస్టర్స్ శ్యామల, ప్రేమ, రోజా, లియా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విధానాలు మూలంగా పెరుగుతున్న నిరుద్యోగం పేదరికం

వైరా, జూన్29,ప్రభాతవార్త:

కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు మూలంగా నిరుద్యోగం, పేదరికం పెరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. శనివారం మండల సిపిఎం శిక్షణా



తరగతుల్లో రాంబాబు వర్తమాన రాజకీయ ఆర్థిక రాజకీయ పరిస్థితులపై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 30లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్న భర్తీ చేయడం లేదని అన్నారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో వ్యవసాయ రంగం తీవ్ర ఒత్తిడికి గురవుతూ దిగుబడులు గణనీయంగా పడిపోతూ రైతులు ఆదాయం కోల్పోయే అవకాశం ఉందని అన్నారు. మతం మతోన్మాద రాజకీయాలపై సిపిఎం జిల్లా రాజకీయ విద్య సభ్యులు బోడపట్ల రవి మాట్లాడుతూ మతం వ్యక్తిగతం, మతోన్మాదులు మతం రాజకీయాల్లో చొప్పించి విభజన రాజకీయాలు నడుపుతూ ప్రజల మధ్య సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న తీరు ప్రజలు వ్యతిరేకించాలని కోరారు. తోట నాగేశ్వరరావు ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సుంకర సుధాకర్, వనమా చిన్న సత్యనారాయణ, తూము సుధాకర్, కిలారు శ్రీనివాసరావు, శీలం వెంకటరెడ్డి, జెర్రిపోతుల పుష్పరాజ్యం, జయరాజు, షైనాబ, సుధాకర్, ప్రభాకర్, నల్లమల కోటేశ్వరరావు, చింతనిప్పు చంద్రరావు, మేడా శరబంది, బుగ్గ వెంకటేశ్వరరావు, షేక్ మౌలాలి, రెహానా, మజీద్‌బీ, ఫాతిమా, రామయ్య, రాజబాబు, సామినేని వెంకటేశ్వరరావు, బిలాల్, ఎస పుప్పాల నాగరాజు, కోట ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుంది: రాందాస్‌నాయక్



వైరా, జూన్29,ప్రభాతవార్త:

వైరా విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో రైతు భరోసా పథకంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులోఎమ్మెల్యే రాందాస్ నాయక్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైరనమన్ బొర్రా రాజశేఖర్, సహకార సంఘం డిప్యూటీ రిజిస్టర్ వాల్యానాయక్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ రైతులను ఆదుకు నేం దుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం ప్రవేశపెట్టిందన్నారు. అవగాహన సదస్సులు ద్వారా రైతులు ఇచ్చిన సలహాలు, సూచనలు మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబందు పథకంలో వేలాది కోట్లు నిధులు దుర్వినియోగం అయ్యాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా వైరా రిజర్వాయర్‌కు గోదావరి జలాలను నింపి ఈ ప్రాంత రైతులను ఆదుకుంటామన్నారు. సీతారామ ప్రాజెక్టు వలన వైరా, మధిర, సత్తుపల్లి నియోజకవర్గాల్లో లక్షలాది ఎకరాలు సాగులోకి వస్తాయని అన్నారు.

## పనితీరుతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు

వైరా, జూన్29,ప్రభాతవార్త:

ఉపాధ్యాయులకు పనితీరుతోనే గుర్తింపు అని, విద్యార్థులకు నిత్యం పాఠాలు బోధిస్తే వారి మనస్సులో నిండి పోతారని, తాను పనిచేసిన పాఠశాలను తన పేరుతో గుర్తింపు తెచ్చుకున్న నాగబత్తిని భాస్కర్‌రావు ధన్యజీవి అని జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ పేర్కొన్నారు. వైరాలో బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చెరుకు మల్లీశ్వరి అధ్యక్షతన జరిగిన సాంఘికశాస్త్ర సహాయకునిగా ఇటీవలే పదోన్నతిపై వచ్చి పదవీవిరమణ చేయుచున్న భాస్కర్‌రావు సన్మానోత్సవంలో ప్రసంగిస్తూ పనిచేసిన గుట్టబడి పాఠశాల, సోమవరం పాఠశాలను నందనవనంగా తీర్చిదిద్దారు అని, పిల్లలకు గురుకుల పాఠశాలలో సీట్లు అధికంగా వచ్చేలా కష్టపడి విద్యార్థులకు పాఠాలు చెప్పారని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ ,వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, నాగబత్తిని రవి, బాణాల వెంకటేశ్వర్లు, జివి.సూర్యప్రకాశరావు, దొడ్డా వరప్రసాద్, వెలిశెట్టి నర్సింహారావు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రీస్కూల్ పాఠ్యాంశాలపై అవగాహన అవసరం



కారేపల్లి, జూన్ 29,, ప్రభాతవార్త :

ప్రీస్కూల్ పాఠ్యాంశాలపై ప్రతి ఒక్క అంగన్వాడి ఉపాధ్యాయులు అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే పిల్లల ఆలోచనలు భావాల కనుగుణంగా అంగన్వాడీ టిచర్లు బోధించగలరని కారేపల్లి, కామేపల్లి మండలాల ప్రాజెక్ట్ అధికారిని దయామణి అన్నారు. సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల రైతు వేదికలో మూడవ బ్యాచ్ అంగన్వాడీ టీచర్లకు శిక్షణా తరగతులు పూర్తయ్యాయి. నేటితో మండల పరిధిలోని 105 మంది అంగన్వాడీ టీచర్లకు ప్రీస్కూల్ పాఠ్యాంశాలపై శిక్షణ కార్యక్రమం పూర్తయిందని అన్నారు. జూన్ 4వ తారీఖున మిగిలిన అంగన్వాడి ఉపాధ్యాయులకు శిక్షణ ప్రారంభమవుతుందని ఈ సందర్భంగా సిడిపివో తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కే రమాదేవి. కే సుభద్ర, పుష్ప, రోహిణి, రాధతోపాటు వలువురు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## ధర్మపురి మృతి పట్ల సంతాపం



కారేపల్లి, జూన్ 29, ప్రభాతవార్త :

మాజీ పీసీసీ అధ్యక్షుడు కాంగ్రెస్ సీనియర్ నేత ధర్మపురి శ్రీనివాస్ మృతి చెందడం పట్ల మండల కాంగ్రెస్ తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ అధ్యక్షతన కారేపల్లి లో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో కాంగ్రెస్ నేతలు ధర్మపురి పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలిపారు ఈ కతార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దారావత్ బద్రు నాయక్ గడ్డం వెంకటేశ్వర్లు గమ్మిడి నరసింహారావు ఆవుల వెంకటేశ్వర్లు వీరభద్రం అనంతరామయ్య నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతికి ఎడిట్ కష్టాలు

**- ఆన్‌లైన్‌లో పొరపాటులతో పలువురికి కరెంట్ బిల్లులు- ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్**



పెనుబల్లి, జూన్ 29, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న గృహ జ్యోతి స్కీమ్ జీరో కరెంట్ బిల్లు కొంత మంది అభ్యర్థులకు అందడం లేదని, ప్రజా పాలన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసేటప్పుడు జరిగిన పొరపాట్లలో కొందరు ఈ స్కీమ్‌కు దూరంగా, మరి కొందరు ఇతర కారణాలతో ఇబ్బంది పడుతున్నారని వెంటనే ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముఖ్యంగా అద్దె ఇంట్లో ఉండే పేదలకు ఒకే ఇంటి నుంచి మరో ఇంటికి మారినప్పుడు ఈ స్కీమును పొందడం సమస్యగా మారిందన్నారు. ప్రజాపాలన దరఖాస్తులు ఏ మీటర్ నెంబర్ అయితే రాశారో అదే నెంబర్‌కు జీరో బిల్లు వస్తుందని, మీటర్ నెంబరును మార్చుకునే ఆప్షన్ లేదని అధికారులు చెబుతున్నారన్నారు. దీంతో అద్దె ఇల్లుకు మారిన లబ్దిదారులకు స్కీమ్ అందడం లేదన్నారు. పాత ఇంటి మీటర్‌కే గృహజ్యోతి వర్తించడంతో ఇంటి ఓనర్ లబ్ది పొందుతున్నారన్నారు. ఇక ప్రజాపాలన దరఖాస్తు చేసే సమయంలో జరిగిన పొరపాట్ల వలన మరి కొంత మంది పథకానికి దూరమయ్యారన్నారు. ప్రజలు మ్యానువల్‌లా ఇచ్చిన దరఖాస్తులను ప్రభుత్వం ప్రజా పాలనలో పోర్టల్ అప్‌లోడ్ చేయించిందన్నారు. ఇలా అప్‌లోడ్ చేసే సమయంలో మీటర్ నెంబడర్లను తప్పుగా వేయడం లేదా స్కీమ్‌కు అసలు దరఖాస్తునే చేసుకోలేదన్నట్లుగా నాట్ అప్‌లోడ్ నమోదు చేయడంతో అర్హులకు స్కీమ్ అందడం లేదన్నారు. లబ్దిదారులు ఇదే విషయాన్ని ఎంపిడిఓ దృష్టికి తీసుకుపోయిన తమ చేతుల్లో ఏమీ లేదని చెబుతున్నారన్నారు. ప్రజాపాలనలో పోర్టల్‌లో తమకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వలేదని చెబుతున్నారన్నారు. దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నిరంతరం జరుగుతుందని, ప్రభుత్వం ప్రకటించినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదని, వెంటనే ప్రజాపాలన పోర్టల్‌లో ఎడిట్ ఆప్షన్ ఇస్తే ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్టొచ్చని, ప్రజలు కోరుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగా బాలకృష్ణ, తోట ప్రసాద్, సుబ్బారావు, మురళి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుద్ధ్యం- - పట్టించుకునే నాధుడే లేడా..?

**- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు**

కల్లూరు, జూన్ 29, ప్రభాతవార్త





కల్లూరు మేజర్ గ్రామపంచాయితీ పరిధిలోని శాంతినగర్‌లో, గోపాలకుంటలో పారిశుద్ధ్యం పడకేసిందని, వేగవంతంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎంపిటిసి కొండూరు కిరణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడిగేవాడు లేకపోతే చేసే వాడి నిర్లక్ష్యం ఏంటో స్పష్టంగా కనబడుతుందని తెలిపారు. వర్షాకాల ప్రభావం కనబడుతున్న పారిశుద్ధ్య పనులు చక్కబెట్టడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం ఎంత మాత్రం సబబు కాదన్నారు. గతంలో శాంతినగర్ - 2 నందు దివంగత సర్పంచ్ పసుమర్తి పద్మావతి ఒక్క పక్క సైడ్ డ్రైన్ నిర్మించారు. కానీ ఇప్పటివరకు మరల రెండో పక్క సైడ్ డ్రైన్ నిర్మించకపోవడం, కాలువ పూడిక పనులు చేయకపోవడం వంటి వాటి వలన ఎక్కడచూసినా మురుగు నీరు నిల్వ ఉండటంతో దోమల వ్యాప్తి చెంది ప్రజలు రోగాల బారిన పడిన పరిస్థితి దాపురిస్తుందన్నారు. మొక్కుబడి పనులు మాత్రం చేయడమే తప్ప ఇప్పటి వరకు శాశ్వత పరిష్కారం పనులు చేపట్టేదని, అక్కడ పరిస్థితి చూస్తే తెలుస్తుందని తెలిపారు. అటు అధికారులు ఇటు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం మూలాన శాంతి నగర్ - 2 రోడ్డు నందు డ్రైన్ లేకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కనబడుతుంది. శాంతి నగర్ నందు కొన్ని చోట్ల ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులతో రెండు పక్కల డ్రెయిన్లు ఏర్పాటు చేసినప్పటికీ కాలువ పూడిక పనులు మాత్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. ఎన్ని సార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోలేదని గ్రామస్తులు తమ దృష్టికి తీసుకువచ్చారని ఆయన వివరించారు. వర్షాలు వచ్చినప్పుడు డ్రెయిన్లు సక్రమంగా లేకపోవడంతో వర్షంతో పాటు వచ్చిన మురుగు నీరు ఇళ్ళలోకి ప్రవేశిస్తుందని వాటి ద్వారా దుర్గంధం వెదజల్లడం, దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడుతున్నాని ఆవేదన వ్యక్తపరిచారు. కాలువ పూడిక పనులు తీయకపోవడం, ఎక్కడ చూసినా చెత్త పేరుకుపోవడం గ్రామపంచాయితీ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికార యంత్రాంగం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్టణంలో చర్చనీయాంశంగా మారిందన్నారు. ఈ దుస్థితిపై పట్టించుకునే నాధుడు లేడా అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు పన్నుల రూపంలో ఇచ్చే డబ్బులను జీతాల రూపాలుగా తీసుకుంటూ ప్రజలకు సేవ చేయాల్సిన వీరు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహారి ఏంటి అని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి బ్లీచింగ్ చల్లడం, ఫాగింగ్ కార్యక్రమం చేపట్టాలని పారిశుద్ధ్య పనులు చేపట్టి దోమల బారి నుంచి ప్రజలను కాపాడాలని అధికారులను కోరారు.

## అతిథి అధ్యాపక నియామాకాలకు దరఖాస్తుల ఆహ్వానం

సత్తుపల్లి,జూన్ 29, ప్రభాతవార్త:

స్థానిక జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తాత్కాలిక ప్రాతిపధికన నియామకాలు చేపట్టేందుకు అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. కె. విజయ్ కుమార్ పేర్కొన్నారు. కళాశాలలో ఖాళీగా ఉన్న బోటని (01), మరియు డైరీ సైన్స్ (01), పోస్టులకు అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. జూలై 5 వ తేదీన ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూ పద్ధతి ద్వారా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సబ్జెక్టు పీజీలో 50 శాతం ఉత్తీర్ణత కలిగి ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, నెట్/ సెట్ మరియు పీహెచ్‌డి అర్హత కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని , ఆసక్తి గల అభ్యర్థులు జూలై 4వ తేదీ సాయంత్రం లోగా తమ పూర్తి బయోడెటాను సమర్పించాలని కోరారు. 5-7-2024 న తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు. వివరాలకు 9440476739, 9849242315 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## మాజీ సర్పంచ్ రాయల మృతి



వేంసూరు,జూన్ 29, ప్రభాతవార్త:

లచ్చన్నగూడెం గ్రామానికి చెందిన స్వాతంత్ర సమర యోధులు, మాజీ సర్పంచ్ రాయల సత్యనారాయణ శనివారం మృతి చెందారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కర్‌రావు, భీమిరెడ్డి మురళీరెడ్డి, నాగళ్ల ప్రభాకర్‌రావులు ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దేశం నాయకులు రాయల సత్యనారాయణ కుమారుడు రాలయ నర్సింహారావు, మనుమడు రంగారావు, కుమార్తెలకు ధైర్యం చెప్పారు. ఆయన మృతికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.




**సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్**

## పాదయాత్రగా భద్రాచలం శ్రీ సీతారామ ఆలయానికి...



కల్లూరు, జూన్ 29, ప్రభాతవార్త

మండల పరిధిలోని పేరువంచ గ్రామం నుండి భద్రాచలం సీతారామ గుడికి పాదయాత్ర బృందం శనివారం బయలుదేరి వెళ్ళారు. పేరువంచ గ్రామంలో పాత రామాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించగా పాదయాత్రను కీసర నిర్మల్ మోహన్‌రెడ్డి ప్రారంభించి, అక్కడి నుండి కొత్త రామాలయం వద్ద పూలు చేసి, పంచాయితీ ఆఫీస్ మీదుగా యాదవ బజారు నందు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకుని అక్కడ పార్టీలకతీతంగా పాదయాత్ర బృందంకి సంఘీభావం తెలిపారు. శ్రీ ఆంజనేయ స్వామి గుడి నుండి పాదయాత్ర అంబేద్కర్ నగర్ మీదుగా కొర్లగూడెం శివాలయం వద్దకు చేరుకుని శివాలయంలో పూజలు నిర్వహించి, అక్కడ కీసర మోహన్‌రెడ్డి, జోనెబోయిన గోపాలరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహారాన్ని ముగించుకుని అక్కడ నుంచి కల్లూరు నుండి వీయం. బంజర్ హైవే పైన పాదయాత్రగా వీయం. బంజర్ చేరుకుని అక్కడ నుండి ఉప్పలచిలక, ములకలపల్లి, బూర్గంపాడు మీదుగా భద్రాచలం రాముని సన్నిధికి పాదయాత్ర సాగుతుందని భక్త బృందం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కీసర నిర్మల మోహన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కీసర మధుసూధన్‌రెడ్డి, అంకిరెడ్డి వెంకటరెడ్డి, జోనబోయిన గోపాలరావు, గుండపనేని మురళి, గుండపనేని నరేష్, గాదె కిరణ్, పాశం నాగేశ్వరరావు, పాశం శ్రీను, కోట, ఉపేంద్ర, కొండపల్లి మురళి, గుమ్మా సతీష్, అనంగి రవి, ముళ్ళపాటి నాగేశ్వరరావు, శ్రీరామ పాదయత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌కు గుర్రై పాడి గేదె మృతి



తల్లాడ, జూన్ 29, ప్రభాతవార్త

విద్యుత్ షాక్‌కు గురై పాడి గేదె మృతి చెందిన ఘటన మండల పరిధిలోని కేశవాపురం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కట్టా విజయలక్ష్మి, భర్త రోశయ్య అనే రైతుకు చెందిన పాడి గేదె రోజులాగానే మేతకు వెళ్ళే క్రమంలో గ్రామ శివారులో గల వాగు సమీపంలో త్రీ ఫేజ్ విద్యుత్ వైరు తెగిపోవడంతో తెగిన వైరు పాడి గేదెకు తగిలి అక్కడికక్కడే మృతిచెందింది. విషయం తెలుసుకున్న బాధిత రైతు ఘటన స్థలానికి చేరుకుని విద్యుత్ అధికారులకు వెంటనే సమాచారం అందించగా విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరిగిందని తెలిపారు. సుమారు లక్ష రూపాయలు విలువగల తన పాడి గేదె విద్యుత్ షాక్ గురై మృతిచెందడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. జరిగిన ప్రమాద ఘటనకు అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

## ప్రతీ వస్తువు రిజిస్టర్‌లో నమోదు చేయాలి

### - ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్

*పాల్వంచ, జూన్ 29 - ప్రభాతవార్త:*



జీసీసీ ద్వారా గిరిజనుల నుంచి సేకరించే అటవీ ఫలాలు, ఆశ్రమ పాఠశాలలకు, వసతి గృహాలకు సరఫరా చేసే సామాగ్రి సంబంధించిన ప్రతీ వస్తువు రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ అన్నారు. శనివారం నాడు పాల్వంచలోని జీసీసీ గోడౌన్, కార్యాలయంలోని రికార్డులను ఆయన పరిశీలించారు. గిరిజనుల నుంచి సేకరించే సీజన్‌ను బట్టి అడవుల్లో దొరికే అటవీ ఫలాలు మధ్య దళారుల బారిన పడకుండా నేరుగా డీఆర్ డిపోలకే గిరిజనులు తీసుకొచ్చేలా సంబంధిత జీసీసీ మేనేజర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ఆశ్రమ పాఠశాలలకు, వసతి గృహాలకు, గురుకులాలకు సరఫరా చేసే బియ్యం, పప్పు, నూనెలు, కాస్మోటిక్, ఇతర సామాన్లు సంబంధించిన ప్రతీది రిజిస్టర్‌లో నమోదు చేసి ఏ పాఠశాలకు ఎంత సరఫరా చేస్తుంది వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని అన్నారు. అదే విధంగా గిరిజనుల నుంచి సేకరించే వివిధ రకాల అటవీ ఫలాలు ఎంత మేర తీసుకుంటుందని, వారికి సకాలంలో పైకం అందిస్తున్న వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలని అన్నారు. మారుమూల ప్రాంత ఆదివాసీ గిరిజనులకు మాత్రం ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జీసీసి సిబ్బంది ఇంటింటికి తిరిగి వారు సేకరించే అటవీ ఫలాలు డీఆర్ డిపోలకు అందింప విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిణి మణెమ్మ, ఏటీడీవో చంద్రమోహన్, జీసీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్‌లో ప్రతిభ కనపర్చిన శ్రీచైతన్య విద్యార్థులు




*పాల్వంచ, జూన్ 29 - ప్రభాతవార్త:*

పాల్వంచ పట్టణ పరిధి కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీచైతన్య విద్యార్థులు నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్టు 2024లో అద్భుత ప్రతిభ కనపర్చారని పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ తెలియజేశారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు షీల్డ్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం జయప్రకాష్, కో ఆర్డినేటర్ వెంకట్, ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ మధు, సీ ఇంచార్జి నాగబాబు, ప్రైమరీ ఇంచార్జి స్వర్ణలత, ప్రీ ప్రైమరీ ఇంచార్జి శిరీష పాల్గొన్నారు.


## మాంసం వ్యర్థాల సేకరణ టెండర్ రూ.23 లక్షలకు దక్కించుకున్న గుత్తేదారు

*పాల్వంచ, జూన్ 29 - ప్రభాతవార్త:*



పారిశ్రామిక ప్రాంతమైన పాల్వంచ పట్టణంలోఉన్న మాంసం దుకాణాల నుంచి వచ్చే వ్యర్థాల సేకరణ కోసం శనివారం పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో కమిష నర్ స్వామి అధ్యక్షతన టెండర్ ప్రక్రియ నిర్వహించారు. అయితే ఈ ఏడాది 11 రెట్లు వ్యర్థాల సేకరణ టెండర్ పెరిగిందనే చెప్పాలి. మొత్తం నలుగురు గుత్తేదారులు టెండర్లు దాఖలు చేయగా వారిలో ఇద్దరి టెండర్లు నిబంధనల ప్రకారం లేనందున వాటిని రద్దు చేశారు. పాల్వంచలో జరిగిన వేస్ట్ టెండర్ సంచలనం సృష్టించింది. చికెన్ వేస్ట్ కలెక్ట్ చేసి తీసుకెళ్లేందుకు గాను కాంట్రాక్టర్లు పోటీ పడ్డారు. గత ఏడాది ఈ టెండర్ రెండు లక్షలు 20 వేలు పలికింది. ఈ సారి పోటీ మరీ ఎక్కువ కావడంతో 11 రెట్లు ఆదాయం పెరుగగా మున్సిపాలిటీకీ రూ.23 లోల ఆదాయం సమకూరినట్లైంది. అయితే 30 శాతం నగదును చెల్లించడంతో పాటు మిగిలిన సొమ్మును మూడు వాయిదాల్లో చెల్లించేలా అధికారులు నిర్ణయించారు. పాల్వంచలో వేస్ట్ టెండర్ 11 రెట్లు పెరుగగా మరి కొత్తగూడెంలో దాదాపు ఏడాది పాటు పాత వాళ్లనే రెన్యువల్ చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కొత్తగూడెంలో టెండర్ ప్రక్రియ నిర్వహిస్తే మున్సిపాలిటీకి మరింత ఆదాయం చేకూరే అవకాశం ఉంటుందని పలువురు చెప్తున్నారు.

## ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్థంభం



*నేలకొండపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:*

పేరుకే ఇది విద్యుత్ స్థంభం, కానీ, ఈ విద్యుత్ స్థంభంకు పైనుంచి క్రింద వరకు లోకల్ కేబుల్ చానల్ బాక్స్‌లు, నెట్ కేబుల్ బాక్స్‌ల వైర్‌లతో గంపగుత్తుగా కలగా,పులగంగా అస్థవ్యస్థంగా వ్రేలాడుతూ ప్రమాకరంగా మారింది. ఇది నేలకొండపల్లి మండల కేంద్రంలోని కోనేరు ఆంజనేయస్వామి దేవాలయం ఎదురుగా ఉన్న విద్యుత్ స్థంభం పరిస్థితి. అయినా, స్థానిక విద్యుత్ అధికారులు తమకేమి పట్టనట్లుగా చోద్యం చూస్తున్నారు. మరి ఏదైనా ప్రమాదం జరిగితే కానీ సదరు విద్యుత్ అధికారులు స్పందించరా.. అప్పటి వరకు నిర్లక్ష్యమేనా...మరి, విద్యుత్ అధికారులు ఎప్పుడు మేలు కుంటారో చూడాలి మరి.

## ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ముందడుగు

*కామేపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:*



అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని టిపిసిసి జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు.ఎన్నికలకు ముందు అనంతరం చేసిన వాగ్దాల మేరకు ఆరు గ్యారెంటీల అమలుతో కాంగ్రెస్ ముందడుగు వేస్తుందన్నారు.ఆరు గ్యారెంటీల అమలు విషయమై కాంగ్రెస్ పార్టీ శ్రేణులతోపాటు ప్రజలను అడిగితెలుసుకున్నారు. ఏకకాలంలో రైతులకు రేవంత్ సర్కార్ రూ.2లక్షల రుణాలను మాఫీ చేయనుందన్నారు.ప్రజా ప్రభుత్వం,ఇందిరమ్మ రాజ్యంకు రైతులుతోపాటు అన్ని వర్గాల ప్రజలు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డోర్నకల్ మున్సిపాల్ అధ్యక్షులు కాలా సుమిర్ చంద్ జైన్, ప్రముఖ వ్యాపార వేత్త కాలా ఆనంద్‌కుమార్ జైన్,మనోజ్‌కుమార్ జైన్,వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ కాలా సుశీల్‌కుమార్ జైన్, ఎస్సీసెల్ నేత చిలుముల సర్వయ్య,మున్సిపల్ చైర్మెన్ వాంకుడోత్ వీరన్న,మాజీ సర్పంచ్ మాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.తొలుత రాంరెడ్డి గోపాల్‌రెడ్డిని వారు శాలువా కప్పి సత్కరించారు.పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు కూడా తెలిపారు.

## రేపటి నుంచి కొత్తచట్టాలు అమలులోకి: లక్కినేని

*కొత్తగూడెం లీగల్, జూన్ 29 - ప్రభాతవార్త:*



కేంద్రం రూపొందించిన కొతనత నేర న్యాయ చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం చట్టాలు జూలై 1వ తేదీ నుంచి అమలులోకి రానున్నాయని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ తెలిపారు. బాధితుడు ఇకపై నేరుగా పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేయవచ్చని, జీరో ఎఫ్ఐఆర్ ప్రకారం ఎవరైనా పోలీస్ స్టేషన్ పరిధితో సంబంధం లేకుండా ఎక్కడైనా ఫిర్యాదు చేయవచ్చని, అరెస్టు అయిన బాధితుడు ఆ విషయాన్ని తన స్నేహితులు, కుటుంబ సభ్యులు, బందువులకు తన పరిస్థితి తెలియజేసే వీలుంటుం దని, దీనివల్ల బాధజతుడికి తక్షణ సాయం లభించేవీలుంటుందన్నారు. హేయమైన ఏరాల్లో వీడియోగ్రఫీ తప్పనిసరి, దీనివల్ల దర్యాప్తులో నాణ్యత పెరిగే అవకాశం ఉందని, మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో దర్యాప్తు రెండు నెలల్లోనే పూర్తి కావాలని, బాధిత మహిళలు, చిన్నారులకు ఉచితంగా ప్రాథమిక చికిత్స, వైద్య చికిత్స అందించాల్సి ఉంటుందని అన్నారు. కేసు విచారణలో అనవసర ఆలస్యాన్ని నివారించేందుకు కోర్టులు గరిష్టంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేయాలని తెలిపారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## చిరుద్యోగులైన అర్చకులకు పేస్కేలు ఇప్పించండి

### -శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం అర్చకులు నరసింహారావు

*నేలకొండపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:*



దేవాదాయశాఖ పరిధిలోని దేవాలయాలలో చిరు ఉద్యోగులుగా పని చేస్తున్న అర్చకులకు, సిబ్బందికి పేస్కేలు ఇప్పించాలని నేలకొండపల్లి లోని శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం అర్చకులు కొడవటిగంటి నరసింహారావు (శివయ్య) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. ఈ మేరకు దేవాలయాల అర్చక సంఘం నాయకులు కృషి చేయాలని ఆయన కోరారు. శనివారం నేలకొండపల్లి నందు విలేకరులతో శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం అర్చకులు కొడవటిగంటి నరసింహారావు (శివయ్య) మాట్లాడుతూ దేవాలయాలలో నిత్యం చాలీచాలని జీతాలతో కాలం వెళ్ళబుచ్చుతున్న చిరుద్యోగులైన అర్చకులు, సిబ్బందిల అస్థవ్యస్థంగా ఉన్న ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకుని దేవస్థానం నుంచి పేస్కేలు వర్తింప చేసే విధంగా అన్ని దేవాలయాలకు ప్రభుత్వ దేవాదాయశాఖ నుంచి సర్క్యులర్ ఇచ్చే విధంగా దేవాదాయశాఖ ఉన్నతాధికారులతో అర్చక సంఘం జిల్లా నాయకులు, జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు చొరవ తీసుకుని కృషి చేయాలని ఆయన కోరారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడ్డ ట్రాక్టర్-దంపతులకు గాయాలు



*నేలకొండపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:*

బైరవునిపల్లి గ్రామంకు చెందిన భార్య,భర్త మాధవి, బాబు అనే దంపతులు శనివారం తమ వ్యవసాయ బావిలోని విద్యుత్ మోటార్‌ను ట్రాక్టర్‌తో కట్టి బయటకు లాగుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్‌తో పాటు సదరు దంపతులు మాధవి, బాబు ఇరువురు ఒక్కసారిగా వ్యవసాయ బావిలో పడ్డారు. భర్త బాబు కేకలు వేయడంతో చుట్టుప్రక్కల ఉన్న వారు అక్కడకు చేరుకుని వారిని వ్యవసాయ బావి నుంచి బయటకు తీసారు. ఈ ప్రమాదంలో బాబు క్షేమంగా బయట పడగా, భార్య మాధవికి తీవ్రంగా గాయాలు అవ్వడంతో హుటాహుటిన నేలకొండపల్లి పిహెచ్‌సికి తరలించి ప్రాథమిక చికిత్సలు చేసి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్‌కు అంబులెన్స్ వాహనంలో తరలించారు.

## గ్రామ దీపికలు పుస్తకాల నిర్వహణ సమర్థంగా నిర్వహించాలి

*కామేపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:*

గ్రామ దీపికలు స్వయం సహాయక బృందాలకు సంబంధించిన పుస్తకాలను సమర్ధవంతంగా నిర్వహించి వారి అభివృద్ధికి తోడ్పడాలనిఫీల్డ్ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్ కోరారు.కామేపల్లి గ్రామీణ వికాస బ్యాంక్ క్షేత్ర అధికారి పి.కృష్ణ ప్రసాద్ పదోన్నతి పై వెళ్తున్న సందర్భంగా ఆయనను బ్యాంక్ అధికారులు,గ్రామ దీపికలు శనివారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం సహాయక బృందాలు ఆర్థిక పరిపుష్టి విజయవంతమైనందుకు తగిన సలహాలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ మనోజ్ కుమార్,అధికారులు కృష్ణారెడ్డి, తిరుమల, కోటి నాయుడు,పద్మ,నాగమణి.నిర్మల,సుజాత తదితరులు పాల్గొన్నారు.

# బాల కార్మికులు లేకుండా చూడాలి





### రేపటి నుండి ఆపరేషన్ ముస్కాన్

### అనాధలకు పునరావాసం కల్పించాలి

### వెట్టి చాకిరి కేసులు నమోదు చేయాలి

### వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు డిజిపి సిఖా గోయల్

**క్రైం ఖమ్మం, జూన్ 29, ప్రభాతవార్త:** బాల కార్మికులు లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఉమెన్ సెఫ్టీ వింగ్ ఎస్పీ వి.ఆశోక్‌కుమార్ అన్నారు. జూలై 1 నుండి 31వరకు నిర్వహించనున్న ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమంలో భాగంగా అడషనల్ డిజిపి శిఖా గోయల్ (ఉమెన్ సేఫ్టీ వింగ్) ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉమెన్ సెఫ్టీ వింగ్ ఎస్పీ ఆశోక్‌కుమార్ జిల్లాల పోలీస్ అధికారులు, చైల్డ్ వెల్ఫేర్ తదితర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల వారిగా తప్పిపోయిన పిల్లలను గుర్తించి వార తల్లిదండ్రుల వద్దకు చేర్పించడం అనాధలకు పునరావాసం కల్పించేందుకూ ఆపరేషన్ ముస్కాన్ పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో పోలీస్ శాఖతో పాటు మహిళా శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, విద్యా, వైద్య ఆరోగ్యశాఖ, రెవిప్యూ స్వచ్ఛంద సంస్థలు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీల భాగస్వామ్యంతో సమన్వయంతో ముందుకు సాగుతుందన్నారు. తప్పిపోయిన చిన్నారుల కోసం అన్ని ప్రధాన రైల్వేస్టేషన్లు, బస్టాండ్‌లను, జనసామర్థ్యం కలిగిన జంక్షన్లు, చౌరస్తాలు, నిర్మాణ స్థలాలు, హోటళ్లు, బ్రిడ్జిలు, ప్లేఓవర్లను తనిఖీ చేయాలని అన్నారు. ఇందుకు గాను ప్రతి డివిజన్‌లో ఒక ఎస్ఐ,నలుగురు పోలీస్ కానిస్టేబుళ్లు కలిగిన ప్రత్యేక టీమ్‌లను జిల్లా అధికారులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి టీమ్‌లో ఒక మహిళా సిబ్బంది ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్‌లో గుర్తించి స్వాదీనం చేసుకున్న పిల్లలను ఆయా జిల్లాలోని చైల్డ్ వెల్ఫేర్ కమిటీలకు అప్పగిస్తారని అన్నారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీల ద్వారా దొరికిన పిల్లలను వారి తల్లిదండ్రులకు అప్పగిస్తారని, సరైన చిరునామా దొరకని పిల్లలను షెల్టర్ హోంలలో ఉంచుతారని అన్నారు. ఈ ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం సందర్భంగా హోటళ్లు, రెస్టారెంట్లు, డాబాలలో బాల కార్మికులు దొరికినట్లయితే ఆయా యజమానులపై బాలకార్మిక నిషేద చట్టం, వెట్టిచాకిరి నిరోధక చట్టం తదితర చట్టాలను అనుసరించి కేసులు నమోదు చేయాలని సూచించారు. అదే విధంగా గొర్రెలు, మేకల కాపరులుగా, కిరాణంషాప్‌లు, మెకానిన్‌షాపులు, హోటళ్లలో పనిచేస్తున్న వారిని బిక్షాటన చేస్తున్న ఇటుక బట్టీలు, ఫౌల్టీఫామ్‌లో పనిచేసిన, ఇతర ఏప్రాంతాల్లోనైనా పనిచేస్తున్న వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించాలని, లేదా స్టేట్ హోమ్‌కు పంపించాలన్నారు. ఎవరైనా వీధి బాలలను చూసినప్పుడు 1098 లేదా 112, 100 స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఖమ్మం నుండి వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న అడిషన్ డిసిపి అడ్మిన్ నరేష్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టనున్న ఆపరేషన్ ముస్కాన్-10 అన్నారు. ఈ సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటి అధికారులు లింగయ్య,లక్ష్మయ్య,సిఐ అహ్మ, ఆరోగ్యశాఖ డాక్టర్ ప్రమీల, టి.విష్ణువందన, కార్మికశాఖ చెందిన అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు, వెంగమాంబ, శాస్త్రి, యేసుపాదం, నాలుగు డివిజన్ల పోలీస్ డివిజన్ ఎస్ఐలు, టీమ్ సభ్యులు, జ్యోతి, షేర్ ఓపెన్ షెల్టర్ కోఆర్డినేటర్, ఏఐడి డిస్ట్ కో ఆర్డినేటర్ డిసిపియు సిబ్బంది పాల్గొన్నారు.

# మావోలకు వ్యతిరేకంగా వెలసిన పోస్టర్‌లు




**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండలంలో శనివారం మావోలకు వ్యతిరేకంగా పలు ప్రధాన కూడళ్లల్లో వాల్‌పోస్టర్‌లు వెలిసాయి. ములుగు జిల్లా వెంకటాపురం మండలం చొక్కాల గ్రామానికి చెందిన కొంతమంది ఈ నెల 13వ తేదీన సమీప అడవిలో ఉన్న బెల్లం మల్లన్న స్వామిని దర్శించుకోవడానికి కాలినడకన వెళ్ళే క్రమంలో మార్గ మధ్యలో కర్రిగుట్టల వద్ద మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలడంతో దర్రా సునీత అనే మహిళకు తీవ్రగాయాలు అయ్యాయని, ఈ ఘటనలో ఆమె ఎడమ కాలు చిద్రమైందని క్షతగాత్రురాలిని సుమారు 25 కిలోమీటర్ల దూరం డోలీలో తీసుకుని వచ్చి ఆసుపత్రికి తరలించాలని మావోయిస్టుల స్వార్థ ప్రయోజనాల కోసం అమాయక పేద ప్రజలు బలవుతున్నారని, ఐఈడీ బూబీట్రాప్‌, లను పోలీసుల కోసం కాకుండా అమాయక ఆదివాసీ పేద ప్రజల కోసం పెట్టి వారిని అడవికి అడవికి దూరం చేయాలని చూస్తున్నారని అందులో పేర్కొన్నారు. నిజ నిర్ధారణ పేరుతో హడావుడి చేసే ప్రజాసంఘాలు దర్రా సునీత విషయంలో ఎందుకు స్పందించడం లేదని మహిళల గురించే మాట్లాడే మహిళ సంఘాలు, సాటి మహిళలపై జరిగిన దాడిపై నోరు మెదపకపోవడం బాధాకరమని ఆ పోస్టర్‌లో పేర్కొన్నారు.







